



# వార్త వేకువ

తెలుగు దినపత్రిక

నిజం వైపు నిరంతరం...

PRGI No: TGTEL/26/A2290








ప్రచురణ : రంగారెడ్డి ఎడిటర్ : ఆవనగంటి అనిల్ కుమార్ సంపుటి : 01 సంచిక : 47 వెల : 4 పేజీలు : 08 మంగళవారం 16 - 06 - 2026


## తెలంగాణ అమరవీరుల గుర్తింపులో జాప్యం

- ఢిల్లీలో పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు
- తెలంగాణ అమరవీరుల గుర్తింపులో జాప్యమెందుకని ప్రశ్న
- రాష్ట్రం ఏర్పడి 12 ఏళ్లు గడిచిందన్న పవన్ కల్యాణ్
- తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల కోసం జనసేన పనిచేస్తుందన్న పవన్




**వార్త వేకువ , హైదరాబాద్, జూన్ 15 :**
తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 12 ఏళ్లు గడుస్తున్నా, ఉద్యమ అమరవీరులను సముచితంగా గుర్తించి గౌరవించడంలో ఎందుకు జాప్యం జరుగుతోందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఢిల్లీలో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.తెలంగాణ ఉద్యమంలో సుమారు 1,200 మంది ప్రాణత్యాగం చేశారని, వారి బలిదానాలు తనకు ఎంతో స్ఫూర్తినిచ్చాయని - మిగతా 2 లో

## పశ్చిమాసియాలో శాంతికి మార్గం



- అమెరికా-ఇరాన్ ఒప్పందాన్ని స్వాగతించిన ప్రధాని మోదీ
- అమెరికా, ఇరాన్ మధ్య కీలక ఒప్పందం కుదిరినట్టు ప్రకటన
- పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు తెర దించేందుకు అవగాహన
- హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవనున్నట్టు ప్రకటించిన ట్రంప్

**వార్త వేకువ , ఢిల్లీ, జూన్ 15 :**
పశ్చిమాసియాలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతలకు తెరదించుతూ అమెరికా, ఇరాన్ మధ్య కీలక ఒప్పందం కుదిరింది. ఈ ప్రాంతంలో వివాదానికి ముగింపు పలికేందుకు ఇరు దేశాల మధ్య అవగాహన కుదరడాన్ని భారత ప్రధాని నరేంద్ర మోదీ స్వాగతించారు. ఈ ఒప్పందం అమలుతో పశ్చిమాసియాలో తిరిగి శాంతి, స్థిరత్వం నెలకొంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రపంచ ఇంధన మార్కెట్లను తీవ్రంగా కుదిపేసి, విస్తృత యుద్ధ భయాలకు కారణమైన ఈ వివాదం ముగింపు దిశగా సాగడం - మిగతా 2 లో

## ఏపీ ప్రభుత్వంతో గూగుల్ జట్టు



- ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటుకు నిర్ణయం
- గూగుల్‌తో కలిసి పనిచేసేందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు
- ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్ రంగాల్లో భాగస్వామ్యానికి అంగీకారం
- లాజిస్టిక్స్ రంగంలో పెట్టుబడులపై వైసీహెచ్ గ్రూప్‌తో చర్చలు
- ఏపీలో యూఎన్ హాబిటాట్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు సీఎం ప్రతిపాదన

**వార్త వేకువ , అమరావతి, జూన్ 15 :**
ఆంధ్రప్రదేశ్‌లో సాంకేతికతతో పాటు ఇతర కీలక రంగాల్లో అభివృద్ధిని వేగవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం, టెక్ దిగ్గజం గూగుల్ మధ్య కీలక ఒప్పందం కుదిరింది. ఇందులో భాగంగా ఇరుపక్షాల సమన్వయంతో ఒక ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రెండు రోజుల సింగపూర్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం నాడు గూగుల్ ఆసియా-పసిఫిక్ రీజియన్ అధ్యక్షుడు కరణ్ బజ్వాతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్, డిజిటల్ గవర్నెన్స్ వంటి అంశాలలో పరస్పర సహకారాన్ని పెంపొందించుకోవాలని ఇరువురు నేతలు ప్రాథమిక అంగీకారానికి వచ్చారు.ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అతిపెద్ద ఏఐ మరియు డేటా సెంటర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు అవసరమైన సహకారాన్ని అందించాలని గూగుల్ ప్రతినిధులకు సీఎం విజ్ఞప్తి - మిగతా 2 లో

### కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు

## అభిజీత్ దీప్కేపై దాడి

- 'కాక్‌రోచ్ జనతా పార్టీ' వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేపై జైపూర్‌లో దాడి
- నీట్ లీక్, నిరుద్యోగంపై నిరసన తెలుపుతుండగా ఘటన
- కేంద్ర మంత్రి రాజీనామా డిమాండ్‌తో ఆందోళన
- అభిజీత్‌పై మూకదాడికి సంబంధించిన వీడియోలు వైరల్
- యువతలో ఈ పార్టీకి ఆన్‌లైన్‌లో భారీ మద్దతు



**వార్త వేకువ , ఢిల్లీ, జూన్ 15 :**
యువతలో ఆన్‌లైన్‌లో సంచలనంగా మారిన 'కాక్రోచ్ జనతా పార్టీ' (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ - మిగతా 2 లో



## విజయవాడ ట్రాఫిక్ సిగ్నళ్లకు ఏఐ టెక్నాలజీ

- వెబ్, మొబైల్ ద్వారా నియంత్రణకు ఏర్పాట్లు
- నగరంలో పైలెట్ ప్రాజెక్టుకు మంచి స్పందన
- మొబైల్ నుంచే ట్రాఫిక్ సిగ్నల్ నియంత్రణ
- 17 కూడళ్లలో మొబైల్‌తో నియంత్రణ

**వార్త వేకువ , అమరావతి, జూన్ 15 :**
విజయవాడ నగరంలోని ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ నిర్వహణను మరింత సమర్థవంతంగా మార్చేందుకు ట్రాఫిక్ పోలీసులు ఏఐ ఆధారిత సిగ్నల్ కంట్రోలర్లను ఏర్పాటు చేయనున్నారు. వెబ్ లేదా మొబైల్ యాప్ ద్వారా సిగ్నల్ లైట్లను నియంత్రించే ఈ వ్యవస్థను గత నెలలో రమేష్ ఆసుపత్రి కూడలిలో ప్రయోగాత్మకంగా అమలు చేయగా ఆశించిన ఫలితాలు లభించాయి. దీంతో నగరంలోని ఇతర కీలక కూడళ్లలో కూడా ఈ పరికరాలను నెలాఖరులోగా - మిగతా 2 లో

## వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- తయారీ రంగాన్ని ప్రోత్సహించేలా వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ విధానం
- స్టార్టప్ వెంచర్ కాపిటలిస్టులతో నిర్వహించిన భేటీలో పాల్గొన్న సీఎం
- భూ సమీకరణ విధానం ద్వారా ప్రాజెక్టులకు భూములు ఇస్తున్నామని వివరించిన చంద్రబాబు
- భారత్ అతి పెద్ద ఆర్థికశక్తి అని స్పష్టం



**వార్త వేకువ , అమరావతి, జూన్ 15 :**
స్టార్టప్ వెంచర్ కాపిటలిస్టులతో రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. సమావేశానికి సింగపూర్‌లోని భారత హైకమిషనర్ శిల్పక్ అంబులే, మంత్రి పి.నారాయణ, సింగపూర్ స్టార్టప్ వెంచర్ కాపిటలిస్టులు హాజరయ్యారు. ఇప్పుడు భారత్ నిద్రపోతున్న ప్రాంతం కాదు. భారత్ సంస్కరణలతో దూసుకుపోతున్న అతి పెద్ద ఆర్థికశక్తి అని సీఎం స్పష్టం చేశారు.ప్రధాని మోదీ లాంటి ఆధునిక ఆలోచనలు ఉన్న వ్యక్తి దేశాన్ని ఓ అద్భుతమైన వేగంతో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. చైనా లాంటి దేశాలు ఆర్థిక అభివృద్ధి సాధించటానికి దశాబ్దాల కాలం పట్టిందన్న సీఎం వివరించారు. - మిగతా 2 లో

### 16 ఏళ్ల లోపు వారికి

## 'నో సోషల్ మీడియా'

- బ్రిటన్ ప్రభుత్వం సంచలన నిర్ణయం
- 16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియాపై నిషేధం విధించిన యూకే
- పిల్లల మానసిక ఆరోగ్యం, భద్రతే లక్ష్యమన్న ప్రధాని కీర్ స్టార్మర్
- టిక్‌టాక్, ఇన్‌స్టాగ్రామ్ సహా ప్రధాన ప్లాట్‌ఫామ్‌లకు వర్తించనున్న నిబంధనలు
- నిర్ణయాన్ని స్వాగతించిన స్వచ్ఛంద సంస్థలు - మిగతా 2 లో



## ప్రభుత్వ బడుల్లో అల్పాహార పథకం ప్రారంభం

- విద్యార్థులకు సీఎం రేవంత్ సందేశం
- వేసవి సెలవుల అనంతరం తెలంగాణలో పాఠశాలలు పునఃప్రారంభం
- ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అల్పాహార పథకాన్ని ప్రారంభించిన సర్కార్
- వారంలో మూడు రోజులు పాలు, మూడు రోజులు రాగి మాల్ట్ పంపిణీ
- విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక సందేశం
- రాష్ట్రవ్యాప్తంగా 1,269 పాఠశాలల్లో 1.44 లక్షల మందికి ప్రయోజనం

**వార్త వేకువ , హైదరాబాద్, జూన్ 15 :**
వేసవి సెలవుల అనంతరం తెలంగాణ వ్యాప్తంగా సోమవారం పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. కొత్త విద్యా సంవత్సరం తొలి రోజు నుంచే రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల - మిగతా 2 లో

## హైదరాబాద్ స్ఫూర్తికి సాలార్‌జంగ్ మ్యూజియం ప్రతీక



- తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- సాలార్‌జంగ్ మ్యూజియంకు 75 ఏళ్లు
- మ్యూజియం 75వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న గవర్నర్, డిప్యూటీ సీఎం
- మ్యూజియం అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామన్న భట్టి విక్రమార్క
- ఈ నెల 21 వరకు ప్లాటినం జూబ్లీ ఉత్సవాల నిర్వహణ

**వార్త వేకువ , హైదరాబాద్, జూన్ 15 :**
హైదరాబాద్ నగర స్ఫూర్తికి, సాంస్కృతిక సామరస్యానికి సాలార్‌జంగ్ మ్యూజియం నిలువెత్తు నిదర్శనమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మ్యూజియం 75వ వార్షికోత్సవం, సాలార్‌జంగ్3, 137వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. విభిన్న సంస్కృతులు, - మిగతా 2 లో

## హైదరాబాద్‌పై కేంద్రం వివక్ష చూపుతోంది

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- మెట్రో విస్తరణను కిషన్‌రెడ్డే అడ్డుకుంటున్నారు
- కిషన్‌రెడ్డి వల్లే మెట్రో సెకండ్ ఫేజ్‌కు నిధుల విషయంలో ఇబ్బందులు
- హైదరాబాద్‌కు అంతర్జాతీయ సౌకర్యాలతో రవాణా సదుపాయం ఉండాలనే మెట్రో రైలు నిర్మాణం
- రూ.15 వేల కోట్లతో పూర్తికావాల్సిన మెట్రో రైలు నిర్మాణం రూ.22 వేల కోట్లకు పెరిగిందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి




**వార్త వేకువ , హైదరాబాద్, జూన్ 15 :**
మాజీ సీఎం కేసీఆర్ పాలనలో ప్రజలు ప్రయాణించాల్సిన ప్రాంతాల్లో మెట్రో విస్తరణ జరగలేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్‌కు అంతర్జాతీయ సౌకర్యాలతో రవాణా సదుపాయం ఉండాలనే ఆలోచనతో గతంలో దేశంలోనే కీలకమైన హైదరాబాద్ మెట్రో రైలు నిర్మాణం గురించి చర్చ జరిగిందని గుర్తు చేశారు. రూ. 15 వేల కోట్లతో పూర్తికావాల్సిన మెట్రో రైలు నిర్మాణం రూ. 22 వేల కోట్లకు పెరిగిందని తెలిపారు. మెట్రో రైలు నిర్మాణంలో హైదరాబాద్ కంటే ఇతర నగరాలు ముందుగా ఉన్నాయని పేర్కొన్నారు. సెకండ్ ఫేజ్‌లో మెట్రో విస్తరణ అనుమతి కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చామని, - మిగతా 2 లో

వార్త వేకువ
తెలుగు దినపత్రిక
నిజం వైపు నిరంతరం...

మంగళవారం 16 - 06 - 2026

# సంపాదకీయం

## ఆక్రమిత కశ్మీర్ కల్లోలం

ఎప్పుడూ జమ్మూ, కశ్మీర్ గురించి అంతర్జాతీయ వేదికలపై గంభీరోపన్యాసాలిస్తూ, మానవ హక్కుల చాంపియన్‌గా తనను తాను చిత్రించుకునే పాకిస్తాన్ గత కొన్ని రోజులుగా ఆక్రమిత కశ్మీర్‌లో నెత్తురుటేర్లు పారిస్తోంది. అధికారిక లెక్కల ప్రకారం సైన్యం కాల్పుల్లో 30 మంది మరణించారంటున్నా, వాస్తవ సంఖ్య అంతకుమించి ఉంటుందన్నది స్థానికులు చెప్పే మాట. మరో 200 మంది గాయపడ్డారు. వేలాదిమంది అరెస్టయ్యారు. ఈసారి సాగిన నిరసన ప్రదర్శన సాధారణమైంది కాదు. ముజఫరాబాద్ ప్రదర్శనలో అన్నివర్గాలకూ చెందిన లక్షన్నరమంది పాల్గొన్నారు.మతం పేరు చెప్పి, గతం పేరుచెప్పి ఎల్లకాలమూ జనాన్ని మభ్యపెట్టడం సాధ్యంకాదని పాక్ పాలకులకు ఈ నిరసనలు తెలియజెప్పాయి. తమ ప్రాంత నదుల్లో మంగళ డ్యామ్‌వంటి ప్రాజెక్టులు నిర్మించి,ఇక్కడ ఉత్పత్తయ్యే జలవిద్యుత్‌ను పంజాబ్ తదితర ప్రాంతాలకు తరలించుకుపోతూ, స్థానికులకు అరకొర సదుపాయాలు కల్పించటం విషయంలో రెండు దశాబ్దాల క్రితమే అసంతృప్తి పెల్లుబికింది. కానీ సంఘటితం కాకపోవటంవల్ల చల్లారిపోయాయి. 2023లో రావల్‌కోట్, ముజఫరాబాద్, మరికొన్ని ఇతర ప్రాంతాల్లో స్థానిక సమస్యలపై కమిటీలు ఏర్పడి ఉద్యమించాయి. ప్రజల మౌలికాహారమైన గోధుమ పిండి ధర పెంచడాన్నిప్రశ్నించాయి. వీటిని ప్రభుత్వం బేఖాతరు చేసిన ఫలితంగా ఆ కమిటీ లు జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ(జాక్)గా ఒక్కటయ్యాయి.ఆనకట్టల కారణంగా పలువురు నిర్వాసితులవుతున్నా, వలసపోతున్నా పట్టించు కునేవారు లేరు. పోనీ అని స్థానిక ప్రజలకైనా ఒరిగేదేమీ ఉండదు. మిలిటెన్సీ ఉందన్న పేరిట భారీ స్థాయిలో సైన్యాన్ని మోహరించటం ఒక్కటే వారికి కనబడేది. అందుకేశాంతియుత పద్ధతుల్లో పన్నుల నిరాకరణ ఉద్యమం నిర్వహించటం, విద్యుత్ బిల్లుల చెల్లింపు నిలిపివేయటం, సంపూర్ణ బంద్, లాంగ్‌మార్చ్ వంటివి ఈ మూడేళ్లలో ఎన్నో జరిగాయి. సైన్యం పడగనీడలో కాలక్షేపం చేసే ప్రభుత్వానికుండే అధికారాలు అంతంత మాత్రం. ఏ జవాబుదారీతనమూ లేని సైన్యానిదే పెత్తనం. అందుకే ఆక్రమిత కశ్మీర్‌కు ఎదుగూ బొదుగూ లేదు. ఆ ప్రాంత వనరుల్ని కొల్లగొట్టడానికి పాక్ పాలకులు ఒక సృజనాత్మక విధానం కనుక్కున్నారు. 53 మందితో దానికొక అసెంబ్లీ ఉంది. ఆక్రమిత కశ్మీర్‌కు ముఖ్యమంత్రి కాదు... ప్రధాని ఉంటాడు. కానీ అధికారాలన్నీ ఇస్లామాబాద్‌లో కొలువుదీరిన సైనికాధికారుల ఆధిపత్యంవుండే కశ్మీర్ కౌన్సిల్ చేతిలో ఉంటాయి. ఈసారి కేవలంఆర్థిక సమస్యలపై మాత్రమే కాదు... అసెంబ్లీ అమరికపై కూడా డిమాండ్లు బయల్దేరాయి. మొత్తం 53 స్థానాలుండగా, 'శరణార్థుల'కు డజను కేటాయిస్తారు. మరో అయిదు మహిళలకూ... ఉలేమాలు, సాంకేతిక నిపుణులు, విదేశాల్లో స్థిరపడిన కశ్మీరీలకు ఒక్కొక్క స్థానం ఉంటాయి. ఈ ఖాతాలకింద పోయే 20 స్థానాలకూ ఎన్నికలు జరిగేదెక్కడో, నిర్వహించేదెవరో ఎవరికీ తెలియదు. వారు ఎన్నుకోవాల్సింది మాత్రం 33 మందిని.మళ్లీ ఇందులో అత్యధికులు పాక్ పాలకుల కనుసన్నల్లో నడిచేవారే ఉంటారు. చివరకు కీలుబొమ్మ ప్రభుత్వం ఏర్పడుతుంది. ఉద్యమకారులు అడిగేదల్లా 'శరణార్థుల' డజను స్థానాలూ రద్దు చేయాలన్నదే. కానీ అలా చేస్తే స్థానికుల పెత్తనం పెరుగుతుందని ప్రభుత్వం భయపడుతోంది. అందుకే జాక్ నాయకుల ఆచూకీ చెబితే 35,000 డాలర్లు బహుమతి ఇస్తామని ప్రకటించింది. వచ్చే నెల్లో ఆక్రమిత కశ్మీర్ అసెంబ్లీకి ఎన్నికలు జరగబోతున్నాయి. ఆ ప్రాంత వనరుల దోపిడీ తప్ప, వారి ఆకాంక్షల్ని నెరవేర్చడం సాధ్యపడదని ఉద్యమాలను అణిచేయటం ద్వారా పాక్ చెబుతోంది. పాలకులు వలసవాద మనస్తత్వంతో ఆప్రాంతాన్ని చెరబట్టారు తప్ప, స్థానికుల డిమాండ్లపై ఖాతరు లేదు. ఉద్యమకారులు38 కోర్కెలు ప్రభుత్వం ముందుంచారు. డజను సీట్ల కోటా రద్దుతోపాటు మంత్రులు, ఉన్నతాధికారులు, రాజకీయనాయకులకిస్తున్న ఖరీదైన కార్లు, ఉచిత విద్యుత్ తదితర రాయితీలు రద్దు చేసి, ఆ నిధులు జన సంక్షేమానికి వ్యయం చేయాలని కూడావారు కోరుతున్నారు. ఇలాగే మొండికేస్తూ పోతే ఆ ప్రాంత ప్రజల ఆగ్రహం మరింత పెరుగుతుందే తప్ప చల్లారదని పాకిస్తాన్ పాలకులు గ్రహించాలి.

# వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్

**మొదటిపేజీ తరువాయి -** కానీ భారత్‌కు అంత సమయం పట్టటం లేదని అన్నారు. మెడికల్ టెక్నాలజీ సహా ఇతర ఆధునిక పరికరాల తయారీలో భారత్ అగ్రస్థానంలో ఉందని తెలిపారు. ఎలక్ట్రానిక్స్ పరికరాలు ఇప్పుడు భారత్ నుంచి ఎగుమతి అవుతున్నాయని వెల్లడించారు.భారత్‌ను నెంబర్ 1 చేయాలనే లక్ష్యంతో ప్రధాని మోదీ నిర్ణయాలు తీసుకుంటున్నారని తెలిపారు. ఏపీలో పెట్టుబడుల విషయంలో ప్రధాని చొరవ కారణంగా ప్రపంచ స్థాయి సంస్థలు ఏపీకి వచ్చాయని వివరించారు. హిందూ గ్రోత్ రేట్ 1 నుంచి 2 శాతం మాత్రమేఅని ఒకప్పుడు హేళన చేసేవాళ్లు ఇప్పుడు పరిస్థితి మారిందని, ఏ రంగంలో పెట్టుబడులకు అయినా భారతదేశం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. పాలసీలు, సాంకేతిక నిపుణులు, అవసరమైన ఎకో సిస్టంతో ప్రధాని దేశాన్ని పెట్టబడులకు సిద్ధంగా ఉంచారన్నారు. ప్రస్తుతం 5వ జనరేషన్ యుద్ధ విమానాల తయారీ సహా ఇతర ఉత్పత్తులు వస్తున్నాయన్నారు. డెమోగ్రాఫిక్ డివిడెంట్‌తో అతిపెద్ద యువశక్తి కలిగిన మానవ వనరులను భారత్ కలిగి ఉందని అన్నారు. తయారీ రంగాన్ని ప్రోత్సహించేలా ఆంధ్రప్రదేశ్‌లో తాము వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ అనే



విధానాన్ని అనుసరి స్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. భూ సమీకరణ అనే కొత్త విధానం ద్వారా ప్రాజెక్టులకు భూములు ఇస్తున్నామన్నారు. అమరావతి రాజధాని ఈ ప్రాతిపదికనే నిర్మిస్తున్నామన్నారు. ఆమ్కా, గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ లాంటి పరిశ్రమలకు వేగంగా అనుమతులు ఇచ్చి భూములు కేటాయించామని తెలిపారు. వివిధ పారిశ్రామిక ప్రాజెక్టులు ఏర్పాటు చేసేందుకు ఇదే సరైన సమయమన్న చంద్రబాబు, పెట్టుబడిదారులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.శ్రీసిటీ లాంటి ప్రత్యేక పారిశ్రామిక వాడలు పెద్ద ఎత్తున పెట్టుబడుల్ని ఆకర్షిస్తున్నా యన్నారు. పౌర సేవలతో పాటు అన్ని అంశాలకూ టెక్నాలజీని అనుసంధానించామన్నారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా పెట్టుబడులకు ఆస్కారం ఉందని తెలిపారు. వెంచర్ కాపిటలిస్టులు ఆ సంస్థ తయారు చేసిన స్టార్టప్‌లకు పెట్టుబడులు అందించే అవకాశం ఉందని అన్నారు. అత్యుత్తమ ఆవిష్కరణల్ని ప్రోత్సహించేందుకు వెంచర్ కాపిటలిస్టులు ముందుకు రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు."శ్రీసిటీ లాంటి ప్రత్యేక పారిశ్రామిక వాడలు పెద్ద ఎత్తున పెట్టుబడుల్ని ఆకర్షిస్తున్నాయి. పౌర సేవలతో పాటు అన్ని అంశాలకూ టెక్నాలజీని అనుసంధానించాం. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా పెట్టుబడులకు ఆస్కారం ఉంది. వెంచర్ కాపిటలిస్టులు ఆ సంస్థ తయారు చేసిన స్టార్టప్‌లకు పెట్టుబడులు అందించే అవకాశముంది. భారత్ సంస్కరణలతో దూసుకుపోతున్న అతి పెద్ద ఆర్థికశక్తి. అత్యుత్తమ ఆవిష్కరణల్ని ప్రోత్సహించేందుకు వెంచర్ కాపిటలిస్టులు ముందుకు రావాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు.

# పశ్చిమాసియాలో శాంతికి మార్గం

**మొదటిపేజీ తరువాయి -** ఒక ముఖ్యమైన పరిణామం. అంతకుముందు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ ఒప్పందం పూర్తయినట్టు ప్రకటన చేశారు. చరిత్రాత్మక దౌత్య విజయంగా అభివర్ణిస్తూ, హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవడానికి, అమెరికా నౌకాదళ దిగ్బంధనాన్ని ముగించడానికి ఈ ఒప్పందం వీలు కల్పిస్తుందని తెలిపారు. "ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్‌తో ఒప్పందం ఇప్పుడు పూర్తయింది. అందరికీ అభినందనలు! హర్మూజ్ జలసంధిని టోల్ లేకుండా తిరిగి తెరిచేందుకు నేను పూర్తి అధికారం ఇస్తున్నాను. అదే సమయంలో అమెరికా నౌకా దిగ్బంధనాన్ని తక్షణమే తొలగించాలని ఆదేశిస్తున్నాను. ప్రపంచ నౌకలారా, మీ ఇంజిన్లు ప్రారంభించండి" అని ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' ఖాతాలో పోస్ట్ చేశారు.ఈ ఒప్పందంపై ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా స్పందించారు. "ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఆర్థిక అంతరాయానికి, అనేక దేశాల్లో ప్రాణనష్టానికి కారణమైన పశ్చిమాసియా వివాదానికి ముగింపు పలికేందుకు అమెరికా, ఇరాన్ మధ్య కుదిరిన అవగాహనను నేను స్వాగతిస్తున్నాను. ఈ ఒప్పందం అమలుతో ఆ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం పునరుద్ధరించడంతో పాటు నౌకాయాన స్వేచ్ఛ, వాణిజ్యం సజావుగా సాగుతాయని భారత్ ఆశిస్తోంది. మిగిలిన అంశాలపై కూడా చర్చలు జరిగి, సుస్థిరమైన తుది ఒప్పందం కుదురుతుందని ఎదురుచూస్తున్నాం" అని పేర్కొన్నారు.మరో పోస్టులో ట్రంప్ ఈ ఒప్పందాన్ని చారిత్రక విజయంగా అభివర్ణించారు. "ఈ గొప్ప ఒప్పందం మొత్తం ప్రాంతానికి శాంతి, భద్రతను తెస్తుంది. గతంలో ఎందరో అధ్యక్షులు ఇరాన్‌తో శాంతి నెలకొల్పేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. ఈ ప్రాంత నాయకులు, నిజమైన శాంతిని సాధించడంలో సహాయపడగల అధ్యక్షుడిని మొదటిసారి కనుగొన్నారు" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ ఒప్పందంపై శుక్రవారం అధికారికంగా సంతకాలు జరుగుతాయని, జలమార్గంలోని



మైన్‌లను తొలగించే ప్రక్రియతో పాటే జలసంధిని తిరిగి తెరుస్తారని ట్రంప్ తెలిపారు.అయితే, ఈ ఒప్పందానికి సంబంధించిన పూర్తి వివరాలను ట్రంప్ వెల్లడించలేదు. వైట్ హౌస్ నుంచి కూడా అధికారికంగా ఎలాంటి పత్రాలు విడుదల కాలేదు. ఇరాన్ అణు కార్యక్రమం, అమెరికా విధించిన ఆంక్షల వంటి దీర్ఘకాలిక సమస్యలపై ట్రంప్ తన పోస్టులలో ఎలాంటి ప్రస్తావన చేయకపోవడం గమనార్హం. ప్రస్తుతానికి మాత్రం హార్మూజ్ జలసంధి ద్వారా వాణిజ్య నౌకల స్వేచ్ఛాయుత రవాణాను పునరుద్ధరించడమే ఈ ఒప్పందం తక్షణ లక్ష్యంగా కనిపిస్తోంది.

## ఏపీ ప్రభుత్వంతో గూగుల్ జట్టు

**మొదటిపేజీ తరువాయి -** చేశారు. ముఖ్యంగా ప్రభుత్వ సేవల్లో ఏఐ వినియోగానికి, 'సంజీవని' ప్రాజెక్టు అమలుకు సాంకేతిక భాగస్వామ్యం కావాలని కోరారు. అదేవిధంగా, రాష్ట్ర యువతకు ఏఐ, క్లౌడ్ టెక్నాలజీ రంగాలలో అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని చంద్రబాబు ఈ సందర్భంగా ప్రతిపాదించారు.తన పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి లాజిస్టిక్స్ రంగంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. వైసీహెచ్ లాజిస్టిక్స్ గ్రూప్ ప్రతినిధులతో భేటీ అయి, రాష్ట్రంలో సప్లై చైన్ మరియు లాజిస్టిక్స్ పార్కుల ఏర్పాటు సాధ్యాసాధ్యాలపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉన్న సుదీర్ఘ తీరరేఖ, పోర్టులు మరియు మెరుగైన కనెక్టివిటీ వంటి మౌలిక వసతులను వివరిస్తూ పెట్టుబడులకు ఆహ్వానించారు. మరోవైపు, యూఎన్ హాబిటాట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌తోనూ సమావేశమైన సీఎం, రాష్ట్రంలో 'యూఎన్ హాబిటాట్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటుకు చొరవ చూపారు. పట్టణ ప్రాంతాల సుస్థిర అభివృద్ధికి అవసరమైన సహకారాన్ని అందించాలని కోరారు. ఈ కీలక సమావేశాల్లో ముఖ్యమంత్రితో పాటు మంత్రి నారాయణ మరియు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ స్ఫూర్తికి సాలార్‌జంగ్ మ్యూజియం ప్రతీక

**మొదటిపేజీ తరువాయి -** విశ్వాసాలకు నిలయంగా ఉన్న ఈ మ్యూజియం అభివృద్ధికి ప్రభుత్వం తరఫున పూర్తి సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ వేడుకల్లో పాల్గొన్న గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మాట్లాడుతూ.. సాలార్‌జంగ్ మ్యూజియం వివిధ సంస్కృతుల మధ్య సామరస్యానికి ప్రతీక అని, ఇది ఒక అపురూపమైన జాతీయ సంపద అని అభివర్ణించారు. జూన్ 14 నుంచి 21 వరకు వారం రోజుల పాటు నిర్వహించే ప్లాటినం జూబ్లీ వేడుకల ద్వారా మ్యూజియం విశిష్టతను ప్రపంచవ్యాప్తంగా మరింత చాటిచెప్పేలా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు.సాలార్‌జంగ్-3గా ప్రసిద్ధి చెందిన మీర్ యూసుఫ్ అలీ ఖాన్ ఒక్కరే సేకరించిన అరుదైన కళాఖండాలతో ఈ మ్యూజియం ఏర్పాటైంది. 1951లో మూసీ నది ఒడ్డున ప్రారంభమైన ఈ మ్యూజియం, నేడు దేశంలోని అతిపెద్ద మ్యూజియంలలో ఒకటిగా గుర్తింపు పొందింది. భారత ప్రభుత్వం దీనిని జాతీయ ప్రాముఖ్యత కలిగిన సంస్థగా గుర్తించింది. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు, ప్రముఖులు పాల్గొన్నారు.

## తెలంగాణ అమరవీరుల గుర్తింపులో జాప్యం

**మొదటిపేజీ తరువాయి -** పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. "ప్రజలు ప్రాణత్యాగాలు చేసేంత గొప్ప నేల అది. అందుకే నాకు ఆ నేల పట్ల, అక్కడి ప్రజల పట్ల ఎంతో గౌరవం ఉంది. ఒక లక్ష్యం కోసం ఇంతమంది ఆత్మబలిదానాలు చేసుకుంటారా అనిపించింది" అని ఆయన వ్యాఖ్యానించారు. గతంలో అమరవీరులకు నివాళులర్పించేందుకు తాను వెళ్లాలని భావించగా, ప్రభుత్వం అనుమతి నిరాకరించిందని ఈ సందర్భంగా ఆరోపించారు.యువతను బలిచేసి కొందరు నాయకులు తెలంగాణలో అధికార పీఠాన్ని అధిరోహించారని ఆయన విమర్శించారు. తెలంగాణ ఉద్యమ అసలు ఆకాంక్షల సాధన కోసం జనసేన నిరంతరం శ్రమిస్తుందని పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో ఉండి భవిష్యత్తు ప్రయోజనాల కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## విజయవాడ ట్రాఫిక్ సిగ్నళ్లకు ఏఐ టెక్నాలజీ

**మొదటిపేజీ తరువాయి -** ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టారు.రమేష్ ఆసుపత్రి కూడలిలో అమలు చేసిన పైలెట్ ప్రాజెక్టు విజయవంతం కావడంతో బెంజి సర్కిల్, నిర్మలా జంక్షన్, మహానాడు, చల్లపల్లి బంగ్లా, పోలీసు కంట్రోల్ రూమ్, డీసీపీ బంగ్లా, ఆంజనేయస్వామి కూడలి, చుట్టుగుంట జంక్షన్, విజయా టాకీస్, శారదా కళాశాల కూడలి,



సీతారాంపురం, సీతన్నపేట గేట్, పడవలరేవు, అప్సర, ఫుడ్ జంక్షన్, మధురానగర్ వంటి రద్దీ ప్రాంతాల్లో కూడా ఈ వ్యవస్థను విస్తరించనున్నారు.సిగ్నల్ స్తంభాలకు అమర్చే ప్రత్యేక పరికరాలు సాఫ్ట్‌వేర్‌తో అనుసంధానమై ఉంటాయి. ట్రాఫిక్ సిబ్బంది మొబైల్ యాప్ ద్వారా ఏ సమయంలో ఏ రంగు సిగ్నల్ ఇవ్వాలో నియంత్రించగలుగుతారు. ప్రస్తుతం కొన్ని కూడళ్లలో సమయాలను ముందుగానే సెట్ చేసి సిగ్నళ్లను నిర్వహిస్తుండగా, కొత్త విధానంతో పరిస్థితులకు అనుగుణంగా వెంటనే మార్పులు చేయడం సాధ్యమవుతుంది.భవిష్యత్తులో కూడళ్ల వద్ద అదనపు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి వాహనాల రద్దీని ప్రత్యక్షంగా పరిశీలించనున్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి కూడా పర్యవేక్షణ ఉండటంతో ట్రాఫిక్ సమస్యలను క్షణాల్లో గుర్తించి సిగ్నల్ సమయాలను మార్చే అవకాశం ఉంటుంది.ఈ కంట్రోలర్లను భవిష్యత్తులో ఎడాప్టివ్ ట్రాఫిక్ కంట్రోల్ సిస్టమ్ (ఏటీసీఎస్)తో అనుసంధానించనున్నారు. వాహనాల లెక్కింపు, నంబర్ ప్లేట్ గుర్తింపు కెమెరాల ద్వారా సేకరించే సమాచారాన్ని ఆధారంగా చేసుకుని సిగ్నళ్లు స్వయంచాలకంగా పనిచేసే విధానం అమలులోకి రానుంది. అయితే వాహనాల రద్దీని బట్టి సిగ్నళ్లను నియంత్రించడం వల్ల ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ జామ్‌లు తగ్గే అవకాశం ఉంది. అంతేకాకుండా సిగ్నల్ వద్ద వాహనాలు ఎక్కువసేపు నిలిచిపోకుండా ఉండటంతో ప్రయాణికుల సమయం ఆదా అవుతుంది. దానితో పాటు ట్రాఫిక్‌లో వాహనాలు నిలిచిపోయే సమయం తగ్గడంతో ఇంధన వినియోగం, వాయు కాలుష్యం తగ్గే అవకాశం ఉంది.

# హైదరాబాద్‌పై కేంద్రం వివక్ష చూపుతోంది

**మొదటిపేజీ తరువాయి -** ప్రతి ఏడాది రూ.400 కోట్ల నష్టం వస్తుందని ఎల్అండ్‌టీ చెప్పిందని, ఆర్థిక ఇబ్బందుల వల్ల మెట్రో విస్తరణకు ఎల్అండ్‌టీ ఒప్పుకోలేదని వివరించారు.రూ.30 వేల కోట్ల ఎల్అండ్‌టీ ఆస్తులను రూ.15 వేల కోట్లకు ప్రభుత్వం కొనుగోలు చేసిందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మెట్రో నిర్మాణానికి కిలోమీటర్‌కు రూ.350 కోట్లు ఖర్చు అవుతుందని, ఎల్అండ్‌టీకి రూ.13,600 కోట్ల అప్పు ఉందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ అధికారులు భాగస్వాములుగా ఉన్నారని, తక్కువ వడ్డీకి రుణాలు తీసుకోవాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోందని పేర్కొన్నారు. గతంలో కేసీఆర్‌కు రూ.లక్షా 52 వేల కోట్లు అప్పుగా ఇచ్చారని, గతంలో కేసీఆర్‌కు ఆర్ఈసీ రూ.1.61 లక్షల కోట్లు అప్పులు ఇచ్చిందని, ఎలాంటి గ్యారెంటీ లేకుండా రూ.3.15 లక్షల కోట్లు అప్పుగా ఇచ్చారని తెలిపారు.ఐఆర్ఎఫ్‌సీ నుంచి ఎల్అండ్‌టీకి 4 శాతం వడ్డీకి రూ.13,600 కోట్ల రుణం ఇప్పించామని సీఎం తెలిపారు. బ్యాంకుల అప్పులకు రేవంత్ రెడ్డికి తేలికగా పనిచేస్తే తెలంగాణలో బీజేపీకి ఇబ్బందులు వస్తాయని కిషన్‌రెడ్డియయ ఖట్టర్, అశ్వినీకి చెప్పారని ఆరోపించారు. కిషన్‌రెడ్డి ఖట్టర్, అశ్వినీకి చెప్పాకే సెకండ్ ఫేజ్‌కు నిధుల విషయంలో ఇబ్బంది పెడుతున్నారని విమర్శించారు.గతంలో కిషన్‌రెడ్డిని కేసీఆర్ ఏమని తిట్టారో ప్రజలందరికీ తెలుసునని సీఎం తెలిపారు. ఐఆర్ఎఫ్‌సీ నుంచి రుణ నిధులు ఇంకా ఎందుకు మంజూరు కాలేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హామీ ఇచ్చినా కూడా లోన్ డబ్బు ట్రాన్స్‌ఫర్ కాలేదని, ఐఆర్ఎఫ్‌సీ లోన్ మంజూరు చేయకుండా కిషన్‌రెడ్డి అడ్డుకున్నారని ఆరోపించారు.





తెలంగాణ నుంచి కేంద్ర కేబినెట్‌లో ఉన్నది కిషన్‌రెడ్డికి బాధ్యత లేదా అని నిలదీశారు. కిషన్‌రెడ్డి, కేసీఆర్, కేటీఆర్ కలిసి మెట్రో ఫేజ్-2ను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి కేసీఆర్ సహకరించినందుకు కిషన్‌రెడ్డి గురుదక్షిణ చెల్లిస్తున్నారని విమర్శించారు.మెట్రో బదిలీని చాలా కష్టపడి ఒక కొలిక్కి తీసుకువచ్చామన్న రేవంత్ రెడ్డి.. ప్రజలు ప్రజా రవాణా వ్యవస్థను ఎక్కువగా వాడుకోవాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారని గుర్తు చేశారు. మరి మెట్రో విస్తరణకు మాత్రం కేంద్రం ఎందుకు సహకరించట్లేదని నిలదీశారు. మెట్రో ఫేజ్-2 ప్రాజెక్టు కేంద్రం వద్దే ఆగి ఉందని విమర్శించారు. ఇటీవల అన్ని రాష్ట్రాలకు అనుమతి ఇచ్చి హైదరాబాద్‌కు ఆపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అహ్మదాబాద్, విశాఖ మెట్రోకు అనుమతి ఇచ్చి హైదరాబాద్‌ను ఆపారని తెలిపారు. తెలంగాణపై కేంద్రం తీవ్రమైన వివక్ష కొనసాగిస్తోందని మండిపడ్డారు. మెట్రో అనుమతుల కోసం కిషన్‌రెడ్డి ఇంటి ముందు ధర్నా చేద్దామా అని అడిగారు. కిషన్‌రెడ్డి వెనుక ఎవరున్నారో తాను నేరుగా చెప్పట్లేదని అన్నారు. కిషన్‌రెడ్డి కేబినెట్ మంత్రి కాబట్టి ఆయనకే ఎక్కువ బాధ్యత ఉందని హితువు పలికారు.బీజేపీ ఇచ్చిన హామీలు నెరవేర్చనందుకు ప్రధాని మోదీ రాజీనామా చేస్తారా సీఎం నిలదీశారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి నెరవేర్చలేదని, ప్రతి ఒక్కరి ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తామని మోదీ అన్నారని గుర్తు చేశారు. హైదరాబాద్‌కు 2023లోనే ట్రిపుల్ ఆర్ ప్రకటించారని, ఇంకా సాకారం కాలేదని తెలిపారు. అన్నింటికి బాధ్యత వహిస్తూ మోదీ రాజీనామా చేస్తే తాము కూడా చేస్తామని ప్రకటించారు."ఫేస్-1 మెట్రోను మేము కొనుగోలు చేసుకుంటున్నాం. మా డబ్బులే కట్టుకుంటున్నాం. మా గ్యారంటీనే ఇచ్చాం. మా కర్మ బాగలేక ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పోరేషన్ కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ దగ్గర అప్పుకు మొత్తం ఒప్పందాలు, సంతాకాలు చేసుకున్నాం. నిధుల విడుదలకు ఈరోజు చివరి రోజు. మరి ఈరోజు విడుదల చేస్తావా చెయ్యవా కిషన్‌రెడ్డి. 5 గంటల వరకు బ్యాంక్ ఉంటుంది. ఇది మొదటిది. రెండవది ఫేస్-2 కి 122 కిలోమీటర్లకు విస్తరణకు కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యం తీసుకుంటదా తీసుకోదా ఒకవేళ తీసుకోకపోతే మాకు ఎల్ఓసీ ఇవ్వండి. హెచ్ఎమ్ఆర్ఎల్ నుంచి మేమే సేమ్ అదే ఐఆర్ఎఫ్ నుంచి సేమ్ లోన్ తెచ్చుకుని సేమ్ మెట్రో విస్తరించుకుని ప్రజలకు మెట్రోను అంకితం చేస్తాం. ఇంతకుమించి నాకు నీకు గట్టు పంచాయితీ ఏ పంచాయితీ లేదు. మీ పట్ల నాకు గౌరవం ఉంది" రేవంత్ రెడ్డి, సీఎం

## ప్రభుత్వ బడుల్లో అల్పాహార పథకం ప్రారంభం

**మొదటిపేజీ తరువాయి -** కోసం అల్పాహార పథకాన్ని ప్రారంభించింది. రాష్ట్రంలోని 1,269 ప్రభుత్వ పాఠశాలల్లో ఈ పథకాన్ని అమలు చేస్తుండగా, దీని ద్వారా సుమారు 1.44 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరనుంది.ఈ పథకం కింద విద్యార్థులకు వారంలో మూడు రోజులు పాలు, మిగిలిన మూడు రోజులు రాగి మాల్ట్ అందిస్తారు. ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులందరికీ ఈ అల్పాహారం వర్తిస్తుంది. ఇప్పటికే అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులకు కూడా విస్తరించినట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో పౌష్టికాహార లోపాన్ని నివారించడం, హాజరు శాతం పెంచడం, డ్రాపౌట్లను తగ్గించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. 2026-27 రాష్ట్ర బడ్జెట్‌లో ఈ పథకాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే.హైదరాబాద్‌లోని రాజ్‌భవన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. చాలా రోజుల తర్వాత పాఠశాలలు తెరుచుకోవడంతో విద్యార్థుల సందడి నెలకొంది. కొత్త దుస్తులు, బ్యాగులతో విద్యార్థులు ఉత్సాహంగా బడిబాట పట్టారు.పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. "పాఠశాల కేవలం పాఠాలు నేర్పే ప్రదేశం కాదు. మన వ్యక్తిత్వాన్ని, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే దేవాలయం. తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని నేను గట్టిగా నమ్ముతున్నాను. అందుకే విద్యా రంగాన్ని అత్యున్నత ప్రమాణాలతో తీర్చిదిద్దేందుకు అనేక సంస్కరణలు చేపట్టాం" అని సీఎం తన సందేశంలో పేర్కొన్నారు."అల్పాహారం, మధ్యాహ్న భోజనం వంటి పౌష్టికాహారం అందించడమే కాకుండా, విద్యార్థుల భవిష్యత్తు కోసం అనేక చర్యలు తీసుకుంటున్నాం. విద్యార్థులు ఉత్సాహంగా చదువుకోవాలి. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో జ్ఞానాన్ని సంపాదించి, మీ కలలను సాకారం చేసుకోవాలి. విద్య అనేది ఎవరూ దొంగిలించలేని గొప్ప సంపద" అని విద్యార్థులకు సూచించారు.

## కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేపై దాడి

**మొదటిపేజీ తరువాయి -**

దీప్కేపై దాడి జరిగింది. రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో సోమవారం ఓ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఆయనపై కొందరు వ్యక్తులు మూకుమ్మడిగా దాడి చేశారు. ఒక్కసారిగా చెంపపై కొట్టడంతో దీప్కే ఆత్మరక్షణ కోసం ప్రయత్నించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో తీవ్ర కలకలం రేగింది.నీట్ పేపర్ లీక్, దేశంలో నిరుద్యోగం, విద్యా వ్యవస్థలోని లోపాలపై సీజేపీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిరసనలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జైపూర్‌లోని షహీద్ స్మారక్ వద్ద సోమవారం ఆందోళన చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమం జరుగుతుండగానే అభిజీత్ దీప్కేపై ఈ దాడి జరిగింది. ఆందోళన చేస్తున్న అభిజీత్‌ను ఓ గుంపు అడ్డుకుని దాడికి పాల్పడింది. దాంతో, అభిజీత్ పై దాడికి పాల్పడిన వారిని పట్టుకుని కాక్రోచ్ జనతా పార్టీ కార్యకర్తలు చితకబాదారు.కొందరు యువతను 'బొద్దింకలు' అంటూ సీజేఐ చేసిన ఓ వివాదాస్పద వ్యాఖ్యకు వ్యంగ్యాస్త్రంగా, అమెరికాలోని బోస్టన్ యూనివర్సిటీలో చదువుతున్న 30 ఏళ్ల అభిజీత్ దీప్కే మే నెలలో 'కాక్రోచ్ జనతా పార్టీ'ని ప్రారంభించారు. అనతికాలంలోనే ఈ ఉద్యమం యువతను ఆకట్టుకుని ఆన్‌లైన్‌లో వైరల్‌గా మారింది. గతంలో ఢిల్లీ, పుణె నగరాల్లో నిరసనలు చేపట్టిన ఈ బృందం, జైపూర్‌లోనూ ఆందోళనకు పిలుపునిచ్చింది. అయితే, క్షేత్రస్థాయిలో నిరసన తెలుపుతుండగా ఆయనపై దాడి జరగడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

# 16 ఏళ్ల లోపు వారికి 'నో సోషల్ మీడియా'

**మొదటిపేజీ తరువాయి -** బ్రిటన్‌లో 16 ఏళ్లలోపు చిన్నారులు సోషల్ మీడియాను ఉపయోగించకుండా నిషేధించాలని అక్కడి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆన్‌లైన్ ప్రపంచంలో పిల్లల మానసిక ఆరోగ్యాన్ని, భద్రతను కాపాడటంతో పాటు వారికి ఆరోగ్యకరమైన బాల్యాన్ని అందించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు ప్రధాని కీర్ స్టార్మర్ సోమవారం ప్రకటించారు.డౌనింగ్ స్ట్రీట్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రధాని కీర్ స్టార్మర్ మాట్లాడుతూ, "మన పిల్లలను విఫలం చేస్తున్న వ్యవస్థకు స్వస్తి పలికే సమయం ఆసన్నమైంది. ఈ నిర్ణయం ద్వారా పిల్లలకు వారి బాల్యాన్ని తిరిగి అందిస్తున్నాం" అని పేర్కొన్నారు. టెక్ దిగ్గజాల ప్రభావం నుంచి చిన్నారులను రక్షిస్తూ, వారి సురక్షితమైన వాతావరణంలో ఎదిగేందుకు ఈ నిషేధం దోహదపడుతుందని ఆయన వివరించారు.ఇప్పటికే ఆస్ట్రేలియాలో అమలవుతున్న విధానం స్ఫూర్తితో ఈ నూతన పాలసీని తీసుకువస్తున్నారు. దీని ప్రకారం టిక్‌టాక్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, యూట్యూబ్, స్నాప్‌చాట్, ఎక్స్ వంటి ప్రధాన ప్లాట్‌ఫామ్‌లపై 16 ఏళ్లలోపు వారికి ప్రవేశం ఉండదు. లైవ్ స్ట్రీమింగ్, అపరిచితులతో సంభాషించడం వంటి ఫీచర్లపై కూడా ఆంక్షలు అమలవుతాయి. ఈ నిర్ణయానికి ముందు ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో దాదాపు 90 శాతం మంది తల్లిదండ్రులు ఈ నిషేధానికి మద్దతు తెలిపారు.ప్రభుత్వ నిర్ణయాన్ని పలువురు స్వాగతిస్తున్నారు. చిన్నారుల రక్షణలో ఇది ఒక చరిత్రాత్మక ఘట్టమని ఎన్ఎస్‌పీసీసీ వంటి స్వచ్ఛంద సంస్థలు పేర్కొన్నాయి. ఆన్‌లైన్ కంటెంట్ కారణంగా తన కుమార్తెను కోల్పోయిన ఎస్తర్ ఘే అనే తల్లి, ఈ నిషేధం ఎందరో పిల్లల ప్రాణాలను కాపాడగలదని ఆశాభావం వ్యక్తం చేశారు.అయితే, ఈ చట్టం అమలు తీరుపై నిపుణులు కొన్ని సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఆస్ట్రేలియాలో ఇటువంటి నిషేధం ఉన్నప్పటికీ, చాలామంది టీనేజర్లు వీపీఎన్ వంటి మార్గాల ద్వారా సోషల్ మీడియాను వినియోగిస్తున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ సవాళ్లను అంగీకరించిన ప్రధాని స్టార్మర్, సాంకేతిక అడ్డంకులను సాకుగా చూపి చర్యలు తీసుకోకుండా ఉండలేమని స్పష్టం చేశారు. కఠినమైన వయసు ధ్రువీకరణ వ్యవస్థలతో జులై నుంచి ఈ చట్టాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

వార్త వేకువ
తెలుగు దినపత్రిక | నిజం వైపు నిరంతరం...
మంగళవారం 16 - 06 - 2026

## ఎమ్మెల్యేపాయం,వెంకటేశ్వర్లు ని,మర్యాదపూర్వకంగా కలిసిన సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ మైపతి రాజేశ్వరరావు



**భద్రాద్రి జిల్లా జూన్ 15 (వార్త వేకువ) :** అశ్వాపురం మండలంలో డిప్యూటీ తహసీల్దార్గా కొద్ది నెలలు విధులు నిర్వహించిన మైపతి రాజేశ్వరరావు, ఇటీవల సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్,గా మణుగూరు, మండలానికి బదిలీ కావడంతో మణుగూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు,ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా, సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ మైపతి రాజేశ్వరరావు తన కొత్త బాధ్యతల గురించి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు,తో చర్చించారు. మణుగూరు ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలు అందిం చేందుకు కృషి చేస్తానని తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రభుత్వ అధికారులు ప్రజల సమస్యల పరిష్కారంలో, బాధ్యత రహితంగా, వ్యవహరించాలని సూచించారు. ప్రజలకు అవసరమైన సేవలు పారదర్శకంగా, వేగవంతంగా అందేలా కృషి చేయాలని అన్నారు.సివిల్ సప్లై శాఖ ద్వారా ప్రజలకు అందే సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సూచించారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

## రక్తదాత ప్రేరేపిత పురస్కారం అందుకున్న యాదాద్రి భువనగిరి ఎఆర్ అదనపు ఎస్పీ వినోద్ కుమార్





**భువనగిరి టౌన్ జూన్ 15 (వార్త వేకువ):** ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం జూన్ 14న స్వచ్ఛంద రక్తదాతలను, రక్తదానాన్ని ప్రోత్సహించిన వ్యక్తులను సత్కరిస్తారు. యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసు శాఖకు గర్వకారణంగా, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్ల గారి చేతుల మీదుగా రెడ్ క్రాస్ సొసైటీ అందించిన "రక్తదాత ప్రేరేపిత పురస్కారం"ను యాదాద్రి భువనగిరి జిల్లా ఎఆర్ అదనపు ఎస్పీ వినోద్ కుమార్ అందుకున్నారు. జిల్లా ఎస్పీ అక్షార్ష్ యాదవ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు 2025 అక్టోబర్ 21న భువనగిరి పోలీసు హెడ్క్వార్టర్స్ నిర్వహించిన భారీ రక్తదాన శిబిరంలో అత్యధిక సంఖ్యలో రక్తదాతలు పాల్గొని రక్తదానం చేసేలా ప్రోత్సహించినందుకు గాను ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం లభించింది. ప్రపంచ రక్తదాతల దినోత్సవం అయినా జూన్ 14 2026 సందర్భంగా రాజ్ భవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డు ప్రధానం చేశారు యాదాద్రి భువనగిరి జిల్లా పోలీస్ శాఖ ఈ పురస్కారాన్ని సాధించడం పట్ల జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ హర్షం వ్యక్తం చేస్తూ అదనపు ఎస్పి వినోద్ కుమార్ ను అభినందించినారు

## బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి తరలి వెళ్లిన నాయకులు



**నూతనకల్... జూన్ 15 (వార్త వేకువ) :** అర్వపల్లి మండల కేంద్రంలో జరిగే ముఖ్య కార్యకర్తల సమావేశానికి మండల కేంద్రం నుండి సోమవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన అస్తవ్యస్తంగా ఉందని వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని వారన్నారు పార్టీ బలోపేతానికి ప్రతి బిఆర్ఎస్ కార్యకర్త కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్ మాజీ పిఎసిఎస్ చైర్మన్ కనకటి వెంకన్న బత్తుల సాయిల్ గౌడ్ గాడిదల లింగరాజు జటంగి సరిత కృష్ణ చురుకంటి లావణ్య మధుసూదన్ రెడ్డి మహేశ్వరం మల్లికార్జున్ ఉప్పుల మొగుళ్ళ వెంకన్న వీర్ యాదవ్ వీరమల్ల యాదగిరి బద్దం వెంకటరెడ్డి బండి అనిల్ కిరణ్ సత్తిరెడ్డి తదితరులు వెళ్లారు

## ప్రైవేట్ స్కూళ్లలో అధిక ఫీజులు, పుస్తకాల బలవంతపు అమ్మకాలను నిషేదించాలని కలెక్టర్ కు వినతి రాపోలు నవీన్ కుమార్



**సూర్యాపేట (నేరేడుచర్ల ) (వార్త వేకువ) :** ప్రైవేట్ స్కూళ్లలో అధిక ఫీజులు, పుస్తకాల బలవంతపు అమ్మకాలను నిషేదించాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ కు తేజస్ నంద లాల్ కి బిఆర్ యస్ హుజుర్నగర్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ ప్రజా వాణి లో వినతి పత్రం అందిస్తూ హుజుర్నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రయివేట్ స్కూలు ఇష్టానుసారంగా అధిక ఫీజులు వసూలు చేయడం జరుగుతుంది అని తల్లిదండ్రులను పుస్తకాలు, యూనిఫార్ములు కొనాలని బలవంతం చేయడం జరుగుతుంది అని పారదర్శకమైన ఫీజు విధానం, విద్యార్థులు తల్లిదండ్రుల హక్కులకు గౌరవం అని ప్రైవేట్ స్కూళ్లలో అధిక ఫీజులు, పుస్తకాల బలవంతపు అమ్మకాలకు అడ్డుకట్ట వెయ్యాలని లేనియెడల బిఆర్ యస్ పార్టీ పక్షాన ఉద్యమం ఉధృతం చేస్తాం అని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో కలెక్టర్ గా వెంటనే ఆ ప్రయివేట్ స్కూల్ మీద చర్యలు తీసుకోవాలని ఐజూ అశోక్ గారిని ఆదేశించడం జరిగింది

## ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో అధికారులతో సమీక్ష.మీడియా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి




**భువనగిరి టౌన్ జూన్ 14 (వార్త వేకువ) :** యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి పై భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు....మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు సజావుగా జరుగుతుంది.... రాష్ట్రంలో 12 వేల కోట్ల రూపాయల తో రహదారులు, మరో 5 వేల కోట్ల రూపాయల తో పంచాయతీ రహదారుల నిర్మాణం జరుగుతుంది... గత పదేళ్లుగా పట్టించుకోని రహదారులను కాంగ్రెస్ ప్రభుత్వం మొత్తం 17 వేల కోట్ల రూపాయలను వెచ్చించి నూతన రహదారుల నిర్మిస్తున్నాం... విద్యార్థులకు సంక్షేమ హాస్టళ్లలో అన్ని సదుపాయాలు కల్పిస్తున్నాం....2 వేల కోట్ల రూపాయలతో విద్యార్థులకు కిట్లు అందజేస్తున్నాం....

# దౌర్జన్యంగా తమ భూమిని కాజేసేందుకు ప్రయత్నిస్తున్నారు.

**తహసిల్దార్ కార్యాలయం ఎదుట వృద్ధ దంపతుల నిరసన.**

**చట్టా పరిధిలో చర్యలు తీసుకుంటాం తహసీల్దార్ అరుణ.**




**కౌనిజర్ల జూన్ 15(వార్త వేకువ) :** ఆక్రమణదారుడు నుంచి తమ భూమిని కాపాడాలని తమ కుటుంబానికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసనకు దిగారు ఇరువురు వృద్ధ దంపతులు. రెవెన్యూ రికార్డు పరంగా తమకు చట్టబద్ధమైన హక్కు ఉన్న భూమిని అజయ్ కుమార్ అనే వ్యక్తి దౌర్జన్యంగా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తూ తీవ్రమైన ఇబ్బందులు పెడుతున్నాడని బాధితులు కన్నీటి పర్యంతామవుతున్నారు. తన బంధువు జిల్లా స్థాయిలో ఉన్నత పదవిలో ఉన్నాడని మీ అంతు చూస్తా అంటూ బెదిరిస్తున్నాడని సదరు వ్యక్తి నుంచి తమకు ప్రాణహాని ఉందని రక్షణ కల్పించాలని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం వృద్ధ దంపతులు ఇరువురు తమ బిడ్డలు అల్లులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం, మండల పరిధిలోని గుబ్బగుర్తి గ్రామ రెవెన్యూ పరిధిలో మేకాలకుంట గ్రామ సమీపంలో సర్వేనెంబర్ 454/ఇ /1/1 లో 2.04 ఎకరాలు మీర్జా అమీర్ బికి తన తల్లి నుంచి వారసత్వంగా సంక్రమించింది. సదరు భూమికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పట్టాదార్ పాస్ పుస్తకం తో పాటు ధరణి భూభారతి పాస్ పుస్తకాలు వచ్చాయి. ఈ భూమిని అజయ్ కుమార్ అనే వ్యక్తి దౌర్జన్యంగా ఆక్రమించుకున్నాడని బాధితులు ఆరోపించారు. దీనిపై పలుకు మార్లు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన సివిల్ వ్యవహారం కావడంతో పోలీసులు పట్టించుకోవడంలేదని దీంతో మరింత రెచ్చిపోతూ తమను నాన్న ఇబ్బందులకు గురిచేస్తున్నాడని తనకు అత్యంత సమీప బంధువు జిల్లా స్థాయి అధికారి కావడంతో ఆయన పేరు చెప్పి మీ అంతు చూస్తానని బెదిరిస్తున్నాడని రెండు రోజుల క్రితం తమ ఇంటి పైకొచ్చి బండ బూతులు తిట్టి చంపుతానని బెదిరించాడని విచారించి న్యాయం చేయాలని అధికారులను వేడుకున్నారు.

**చట్ట పరిధిలో చర్యలు తీసుకుంటాం. తహసిల్దార్ అరుణ.**

తహసిల్దార్ అరుణ నిరసన వద్దకు వచ్చి బాధితులతో మాట్లాడారు. విచారించి చట్టపరిధిలో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నిరసన కార్యక్రమానికి అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు ఎం గిరి షేక్ ఖాసిం చల్ల ఉపేందర్ మద్దతు ప్రకటించి సంఘీభావం తెలిపారు. బాధితుల తరఫున బంధుమిత్రులు అధికారులు పాల్గొన్నారు.

## కృష్ణ సాగర్ గ్రామ పంచాయతీ ని సందర్శించిన ఏంపిఓ బి.రామకృష్ణ



**భద్రాద్రి జిల్లా బూర్గంపాడు జూన్ 15 (వార్త వేకువ) :** బూర్గంపాడు మండల పరిధిలో కృష్ణ సాగర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ను బూర్గం పాడు మండల నూతన ఎంపీవో బి . రామకృష్ణ సందర్శిం చటం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీవో మాట్లా డుతూ గ్రామ పంచాయతీలోని అభి వృద్ధి పనులను వేగవంతం చేయాలని కోరినారు. మరియు నూతన ఎంపీవో రామకృష్ణ ని కృష్ణ సాగర్ సర్పంచ్ తాటివాణి, మరియు ఉపసర్పంచ్ మోహనరావు ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, గ్రామపంచాయతీ సెక్రటరీ ఎం . నాగిరెడ్డి , గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాకేతపురి దాసాంజనేయ స్వామి ఆలయంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం



**భద్రాద్రి జిల్లా బూర్గంపాడు జూన్ 15 (వార్త వేకువ) :** బూర్గంపాడు మండలం సారపాక సాకేతపురి దాసాంజనేయ స్వామి వారి ఆలయంలో సోమవారం అమావాస్య సందర్భంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు . ఉదయం నుండి స్వామివారికి అభిషేకము, వస్త్రాలంకరణ, అష్టోత్రము , ఆకుపూజ హనుమాన్ చాలీసా వంటి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ సాకేతపురి దాసాంజనేయ స్వామి ఎంతో శక్తివంతుడని,కోరిని కోర్కెలు తీర్చే ఇష్టదైవమని ఆయనకు తమలపాకు దండ, సింధూరం సమర్పించిన ఎలాంటి కష్టాలు దరిచేరవుఅని భక్తుల విశ్వాసం. అలాంటి స్వామి సేవలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు . ప్రతి మంగళవారం జరిగే హనుమాన్ చాలీసా పారాయణంలో భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో పాల్గొనడం జరుగుతుంది. సాకేతపురి దాసాంజనేయ స్వామి ఆలయం అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కేంద్రంగా నిలుస్తుందని ,ఈ ఆలయ కేంద్రం ద్వారా అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు ,మహిళా భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## "కైలాశేశ్వరుడి" సేవలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్.



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జూన్ 15, (వార్త వేకువ) :** 125 - గాజులరామారం డివిజన్ మాదేవపురంలోని కైలాష్ హిల్స్ లోని కైలాశేశ్వరుడిని దర్శించుకున్న బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే మొక్కను నాటారు.ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు సందేశ్ రెడ్డి, మాజీ అధ్యక్షులు యాదయ్య, దేవాలయ చైర్మన్ వెంకటేశ్వర రాజు, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, కమిటీ సభ్యులు భాస్కర మూర్తి, వసంత బాబు, ప్యాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, మూసాఖాన్, ఇమ్రాన్ బేగ్, చెట్ల వెంకటేష్, తారా సింగ్, మసూద్, చిన్న చౌదరి, రాములు గౌడ్, దూలప్ప, నవీన్ దండుగుల, ప్రసాద్, శ్రవణ్, గౌస్, జునైద్, సయ్యద్ రంజాన్, భాస్కర్ ముదిరాజ్, రవికిరణ్ యాదవ్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## జి ఏచ్ ఏం సి కార్మికుల జీతాల్లో మామూల్ల వసూళ్లు చేస్తున్న సూపర్వైజర్పై ఆరోపణలు.



**కుత్బుల్లాపూర్నియోజకవర్గం, జూన్ 15, (వార్త వేకువ) :** కుత్బుల్లాపూర్ జోన్లోని కొంపల్లి మున్సిపల్ సర్కిల్ అపురూప కాలనీలో పనిచేస్తున్న జి ఏచ్ ఏం సి పారిశుద్ధ్య కార్మికుల జీతాల నుంచి ప్రతినెల మామూల్లు వసూలు చేస్తున్నారని సూపర్వైజర్ మొగులయ్యపై కార్మికులు తీవ్ర ఆరోపణలు చేశారు. అంతేకాకుండా, వ్యాపార సముదాయాలు, అపార్ట్మెంట్ల వద్ద కూడా విచ్చలవిడిగా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని కార్మికులు పేర్కొన్నారు. ప్రభుత్వం కళ్లుగప్పి ఈ అక్రమ వసూళ్లు కొనసాగుతున్నాయని వారు ఆరోపించారు. కార్మికులను అనేక విధాలుగా వేధింపులకు గురిచేస్తూ, వారికి రావాల్సిన వారాంతపు సెలవులు (వీక్లీ ఆఫ్) కూడా ఇవ్వడం లేదని వాపోయారు. ఉదయం 6 గంటలకు హాజరు నమోదు చేయాల్సి ఉండగా, ఈరోజు ఉదయం 5:40 గంటలకే హాజరు కేంద్రానికి చేరుకున్న తొమ్మిది మంది కార్మికులకు హాజరు నమోదు చేయకుండా ఇంటికి పంపించారని ఆరోపించారు. సూపర్వైజర్ మొగులయ్య కార్మికుల పట్ల శాడిస్టుగా వ్యవహరిస్తున్నాడని, అతన్ని వెంటనే అక్కడి నుంచి తొలగించి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్కు ఫిర్యాదు చేయనున్నట్లు కార్మికులు తెలిపారు. "మేము 18 సంవత్సరాలుగా ఎలాంటి ఫిర్యాదులు లేకుండా క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్నాం. అయితే ఇటీవల మా పట్ల అనవసర వేధింపులు పెరిగాయి. వేసవి కాలంలో కూడా అదనపు సమయం పని చేయిస్తున్నారు. ఆయన మాట వినని వారిని లక్ష్యంగా చేసుకుని ఇబ్బందులు పెడుతున్నారు. ఇలాంటి సూపర్వైజర్లు ఉంటే పని చేయడం కష్టంగా మారుతుంది" అని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు తమ యూనియన్ నాయకుల ద్వారా కూడా ఫిర్యాదు చేయనున్నట్లు కార్మికులు పత్రికా ప్రతినిధికి తెలిపారు.

## ప్రజావాణిలో జోనల్ కమిషనర్ కు విజ్ఞప్తి.



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,జూన్ 15, (వార్త వేకువ) :** గతంలో తీసినటువంటి ఇంకుడు గుంతలను పునరుద్ధరించాలని, ఇంకుడు గుంతలు తీయకపోతే భవిష్యత్తులో 3 వేలఅడుగుల బోరువేసిన మూడు చుక్కల నీరు రావని తెలియజేయడం జరిగింది, మూత్రం పోస్తే మూసి ఉన్నది దాటి పోతుందని ఎక్కడ చూసినా సిసి రోడ్లు, కాలికి మట్టి పంటని పరిస్థితి, మున్సిపాలిటీగా ఉన్నప్పుడు వందలాది ఇంకుడు గుంతలు తీయడం జరిగిందని,అందులో భాగంగా సూరారం కాలనీ రామ్ లీలా మైదాన్ ఎదురుగా భారీ ఇంకుడు గుంతలు తీయడం జరిగిందని,వాటిపై మట్టి పోసినారు,వాటిని తొలగించండి ఇలాంటి ఇంకుడు గుంతలు సర్కిల్ పరిధిలో చాలా ఉన్నాయి వాటిని పరిశీలించి పునరుద్ధరించాలని జోనల్ కమిషనర్ కి విజ్ఞప్తి చేయడం జరిగింది,. ఇంకుడు గుంతలు లేని అపార్ట్మెంట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, వర్షం పడ్డప్పుడు ఒక్క చుక్క నీరు కూడా బయట రాకుండా అపార్ట్మెంట్ వారు చర్యలు తీసుకునే విధంగా వారికి అవగాహన కల్పించాలి, వారికి మెట్రో వాటర్ కనెక్షన్ కట్ చేయాలని సూచించడం జరిగింది మరియు వారాంతపు సంతలలో ఫంక్షన్ హాల్లో హోటళ్లలో నాణ్యతలేని ప్లాస్టిక్ కవర్లు మరియు ప్లాస్టిక్ తో తయారైన ఇస్తరాకులు, వాడకుండా ఫంక్షణాలకు నోటీసులు ఇవ్వాలని,గాజుల రామారంశీసర్కిల్ కమిషనర్ కు కూడా వినతిపత్రం ఇవ్వడం జరిగింది, జోనల్ కమిషనర్, మరియు గాజుల రామారం,ఉప కమిషనర్ స్పందిస్తూ వెంటనే ఫంక్షన్ హాల్ వారికి నోటీసులు ఇస్తామని నాణ్యతలేని ప్లాస్టిక్, కవర్లు, ఇస్తరాలను నివారిస్తామ ని హామీ ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఎండి అఖిల్, భాషా భాయ్, అనీఫ్, విక్రమ్ రెడ్డి,తిరుమల కాలనీ అధ్యక్షులు కార్యదర్శి మొదలగువారు పాల్గొన్నారు.

## మొహర్రం ఏర్పాట్లకు పాశం గోపాల్ రెడ్డి ఆర్థిక సహాయం



**గుర్రంపోడు జూన్ 15 (వార్త వేకువ) :** గుర్రంపోడు మండల కేంద్రంలోని పాత ఊరిలో త్వరలో జరిగే మొహర్రం పండుగను పురస్కరించుకుని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి ఉదారత చాటుకున్నారు. పండుగ వేడుకల నిర్వహణ కోసం స్థానిక పీర్ల కొట్టం మరమ్మతు పనులకు ఆయన తన వంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గ్రామస్తులు పండుగను ఎలాంటి ఇబ్బందులు లేకుండా, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలనే ఉద్దేశంతోనే ఈ సహాయం అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు వేముల యాదయ్య, ముస్లిం ప్రతినిధులు అమీర్, షరీఫ్, షాబు, స్థానిక నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు. తమ పండుగ ఏర్పాట్లకు ఆర్థిక సాయం అందించినందుకు పాశం గోపాల్ రెడ్డికి ముస్లిం పెద్దలు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ పంపకం చేయాలి

**ప్రజా సంఘాల నాయకులు**







**నూతనకల్ జూన్ 15 (వార్త వేకువ) :** మండలంలోని చిల్పకుంట్ల గ్రామంలో 12 సంవత్సరాల క్రితం టిఆర్ఎస్ హయాంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఈరోజు ఉదయం నీరు పేద ప్రజలు ఆక్రమించడానికి ప్రయత్నం చేశారు ప్రభుత్వ అధికారులు హుటాహుటిన చేరుకొని 15 రోజుల్లో పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు ఇట్టి ఇండ్లు పంపిణీ జరగాక శిధిలావస్తాకు చేరాయి తలుపులు కిటికీలు పగిలిపోయి గోడలు బీటలు వారి నీళ్ల ట్యాంకులు పగిలిపోయి అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారాయి ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి ఎలాంటి పైరవీలకు తావు లేకుండా నిజమైన లబ్ధిదారులకు పంపిణీ చేయాలని రాజకీయ నాయకుల జోక్యం లేకుండా నిజమైన లబ్ధిదారులకు పంపిణీ చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తూ ఎమ్మార్వో గారికి మెమోరాండం అందించారు ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కందాల శంకర్ రెడ్డి పులుసు సత్యం సర్పంచి అంజపల్లి నరసమ్మ అంజపల్లి లక్ష్మయ్య బొజ్జ శీను బొజ్జ విజయ్ ఉప్పుల వెంకన్న ఇరుగు శీను తొట్ల అచ్చయ్య గజ్జల శ్రీనివాస్ రెడ్డి ఉప్పుల రమేష్ మరియు మహిళలు నిరుపేదలు కార్యకర్తలు పాల్గొన్నారు

## వంకాయలపాటి లతా దేవి మృతి పట్ల సంతాపం తెలిపిన డిసిఎంఎస్ ,మాజీ చైర్మన్ కొత్వాల,



**భద్రాద్రి జిల్లా జూన్ 15 (వార్త వేకువ) :** పాల్వంచ పట్టణ కేంద్రంలో సొసైటీ మాజీ ఉపాధ్యక్షులు వంకాయలపాటి మురళీకృష్ణ (లేటు) సతీమణి వంకాయలపాటి లతా దేవి అనారోగ్యంతో మరణించారు. పాల్వంచ పట్టణ పరిధి అయ్యప్ప నగర్ లోని వారి నివాసంలో భౌతికకాయానికి డీసీఎంఎస్, మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు సంతాపం, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మహేష్, నల్లమల్ల సత్యం, కాపా శీను, పట్టణ ప్రముఖులు వట్టి కొండ లక్ష్మీపతి,కట్టా, వెంకటనారాయణచనమోలు శ్రీను. షఫీ,దేవ భక్తుని గాంధీ, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# "ప్రపంచ వృద్ధుల వేధింపుల అవగాహన దినోత్సవం "



**కర్నూలు** : జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధి సూచనల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి కర్నూల్ బి. క్యాంపు నందు గల మన వృద్ధుల ఆశ్రమం (ఎం.ఎస్. రూరల్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ సొసైటీ, బి.క్యాంప్, కర్నూలు) నందు ప్రపంచ వృద్ధుల వేధింపుల అవగాహన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు .జడ్జి మాట్లాడుతు వృద్ధుల పట్ల జరుగుతున్న వివక్ష, వేధింపులు, శారీరక, మానసిక, ఆర్థిక మరియు నిర్లక్ష్యంపై సమాజంలో అవగాహన కల్పించడం మరియు వారికి తగిన రక్షణ కల్పించడం ఈరోజు యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. వృద్ధులకు కావలసిన ఉచిత న్యాయ సహాయం కొరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించవచ్చు అని తెలిపారు. తల్లిదండ్రు ల మరియు వృద్ధుల పోషణ మరియు సంక్షేమ చట్టం 2007 గురించి అక్కడి వృద్ధులకు వివరించారు. వృద్ధ తల్లిదండ్రులు తమ పిల్లలనుండి జీవన భృతి పొందే హక్కును ఈ చట్టం కల్పిస్తుందని తెలిపారు.ఈ చట్టం ఆదేశాలను పిల్లలు ఉల్లంఘిస్తే జరమానా లేదా జైలు శిక్ష విధించబడుతుందని తెలిపారు. వృద్ధుల సహాయర్థం ప్రతి వృద్ధాశ్రమం లందు, షెల్టర్ హోమ్స్ నందు, బ్యాంకుల నందు, రెవిన్యూ ఆఫీస్ లందు ప్యారా లీగల్ వాలెంటీర్స్ చేత హెల్ప్ డెస్కు ఏర్పాటు చేయడమైనది అని తెలిపారు.వీరు వృద్ధులకు సంబంధించిన లీగల్ ఎయిడ్ అప్లికేషన్లను తయారు చేయడంలోనూ వెల్ఫేర్ స్కీములను వివరించడంలోనూ పిల్లలనుండి మెయింటినెన్స్ పొందేందుకు కావలసిన మార్గదర్శకాలను తెలుపడం లోను సహాయ పడుతారని తెలిపారు. లీగల్ సర్వీసెస్ మెంబర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ వయో వృద్ధులకు ప్రభుత్వం తరఫునందుకు పెన్షన్ =ం.4000/- రూపాయలు ఇవ్వబడుతుందని తెలిపారు. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 ద్వారా ఏవైనా సమస్యలు ఉంటే తన సంస్థకు తెలుపగలరు అని తెలిపారు. అనంతరం కర్నూలు లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్ సంస్థప్రతినిధి డాక్టర్ రాయపాటి శ్రీనివాసరావు సహకారంతో వృద్ధులకు పండ్లు,బిస్కెట్లు, మజ్జిగ ప్యాకెట్లు జడ్జిగారి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సదస్సు లో డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు , న్యాయ వాది పాపారావు మరియు శ్రీరాములు, విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మురారి శంకరప్ప, బీమా యల్ల గౌడ్, రామకృష్ణ,త్రినాథ్ కుమార్,జయన్న మన వృద్ధ ఆశ్రమం నిర్వాహకులు ఇస్మాయిల్ మరియు వృద్ధులు పాల్గొన్నారు.

# ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ లో జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు ఇవ్వాలి

**ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి**

**తప్పకుండా పరిశీలిస్తామని కలెక్టర్ హామీ**



**కర్నూలు** : ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ లో జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ ఇవ్వాలని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ) జాతీయ కార్యవర్గ సభ్యులు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు ఈ.ఎన్.రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జీ కొండప్ప, ఐజేయూ జాతీయ సమితి సభ్యులు ఎన్ వెంకట సుబ్బయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ గౌడ్ కలెక్టర్ ను కోరారు. జర్నలిస్టుల పిల్లలు 50 శాతం ఫీజు రాయితీ కోరుతూ.. సోమవారం కలెక్టర్ ఏ సిరి ని ఆమె ఛాంబర్ లో కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్థంభంగా మీడియా గుర్తింపు పొందినా.. అందులో పని చేసే జర్నలిస్టుల జీవితాలు మాత్రం అస్తవ్యస్థంగా ఉన్నాయన్నారు. ప్రధానంగా నిత్యం జర్నలిస్టులు ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా చేయడం, ప్రజల సమస్యలను అధికారులు, పాలకుల దృష్టికి తీసుకెళ్లడం, సమాజంలో జరుగుతున్న పరిణామాలను నిష్పాక్షికంగా ప్రజలకు తెలియజేయడం వంటి కీలక బాధ్యతలను నిర్వర్తిస్తున్నారన్నారు. అయితే మీడియాలో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులలో అధిక శాతం మంది ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందినవారే అన్నారు. సమాజం పట్ల ఉన్న బాధ్యత, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావాలనే తపనతో ఎంతోమంది ఈ వృత్తిని ఎంచుకుంటున్నారని, అయితే పత్రికలు, టీవీ ఛానళ్ల యాజమాన్యాలు ఇచ్చే చాలీ చాలని వేతనాలు కుటుంబ పోషణకు కూడా సరిపోని పరిస్థితి నెలకొందన్నారు. దీంతో పిల్లలను కూడా చదివించుకోలేని దుస్థితి ఉందన్నారు. పేద పిల్లలకు ప్రభుత్వం ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో 25 శాతం సీట్లు పేద విద్యార్థులకు కేటాయించాలని ఆదేశాలు జారీ చేసినా జిల్లాలో ఎక్కడా అమలు కావడం లేదన్నారు. చివరకు జర్నలిస్టుల పిల్లలకు మొత్తం ఫీజులో 50 శాతం ఫీజు రాయితీ ఇవ్వాలని అడిగినా అనేక అడ్డంకులు పెట్టి తిరస్కరిస్తున్నారని, కొంత మంది కోర్టులను కూడా ఆశ్రయించి కొర్రి వేస్తున్నారని ఆరోపించారు. జిల్లాలో అన్నివర్గాల ప్రజల కోసం నిష్పక్షపాతంగా పని చేస్తున్న జర్నలిస్టుల పట్ల వివక్ష తగదన్నారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో జర్నలిస్టుల పిల్లల పట్ల ఉదాశీనతతో వ్యవహరిస్తున్నా.. కర్నూలు జిల్లా లో మాత్రం కొంత మంది ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ యాజమాన్యాలు, అధికారులు శీతకన్ను ప్రదర్శించడం బాధాకరం అన్నారు. ఇక నుంచి ప్రతి ఏటా ఎలాంటి ఇబ్బంది లేకుండా జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ స్కూల్స్ లో 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ సర్క్యులర్ ఇవ్వాలని కోరారు. జర్నలిస్టుల విన్నపాన్ని అధికారులు, యాజమాన్యాలు మన్నించి అండగా నిలవాలని కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్ ఏ సిరి అధికారులు, యాజమాన్యాలతో మాట్లాడి 50 శాతం ఫీజు రాయితీ ఇప్పించేలా కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు శ్రీకాంత్, మంజు, జిల్లా సహాయ కార్యదర్శులు శివ, అవినాష్, ఉపాధ్యక్షుడు దస్తగిరి, కార్యవర్గ సభ్యులు మధు, నగర నాయకులు మల్లికార్జున, హరి కృష్ణ, రమేష్, వీడియో జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షుడు స్నేహల్, సూరి, రమేష్ తదితరులు కలెక్టర్ ను కలసిన వారిలో ఉన్నారు.

# కర్నూలులో ఇన్‌ఛార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడికి ఘన సన్మానం

## టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో శాలువాతో సత్కారం - పుష్పగుచ్ఛం అందజేత



**కర్నూలు** : కర్నూలులో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర ఇన్‌ఛార్జ్ మంత్రి నిమ్మల రామానా యుడుకు తెలుగుదేశం పార్టీ నాయకులు ఘన సన్మానం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన నాయకులు శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా టీడీపీ ఇన్‌ఛార్జ్ గూడెసె కృష్ణమ్మ, ఆలూరు టీడీపీ ఇన్‌ఛార్జ్ వైకుంఠం జ్యోతి, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్ గౌడ్ పాల్గొని ఇన్‌ఛార్జ్ మంత్రిని సన్మానించారు. కర్నూలు జిల్లాలో పార్టీ అభివృద్ధి, కూటమి ప్రభుత్వ కార్యక్రమాల అమలు, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలపై నాయకులు చర్చించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తూ రాష్ట్ర పురోగతికి కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని వివరించారు.అలాగే జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయడం, గ్రామ స్థాయి నుంచి పార్టీ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు. పార్టీ విజయాల వెనుక కార్యకర్తల శ్రమ, అంకితభావమే ప్రధాన బలమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు పంపతి, యరిస్వామి, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నాయకుల సమక్షంలో జరిగిన ఈ సన్మాన కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.ఇన్‌ఛార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడికి నిర్వహించిన ఈ ఘన సన్మానం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని నాయకులు పేర్కొన్నారు. పార్టీ బలోపేతం, ప్రజా సంక్షేమం, కూటమి ప్రభుత్వ విజయాల సాధన కోసం అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# సర్' ప్రక్రియలో బీఎల్వోలే కీలకం

**కర్నూలు నియోజకవర్గ ఈఆర్వో, కమిషనర్ చల్లా ఓబులేసు**

**కర్నూలు** : ఓటర్ల ముసాయిదా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్ – సర్) ప్రక్రియలో బూత్ లెవెల్ అధికారుల (బీఎల్వోలు) పాత్ర అత్యంత కీలకమని కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి, కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అన్నారు. సోమవారం ఎస్ఐఆర్ కార్యక్రమం ప్రారంభమైన సందర్భంగా 93వ పోలింగ్ బూత్ పరిధిలోని శ్రీరామ్‌నగర్ ప్రాంతంలో జరుగుతున్న ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఎన్యూమరేషన్ ఫారాలను ఎలా పూరిస్తున్నారో స్వయంగా పరిశీలించి, వివరాలు నమోదు చేసే విధానాన్ని సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. 2002 ఓటరు జాబితాను ప్రామాణికంగా తీసుకుని, ప్రస్తుత ఓటరు జాబితాను సరిపోల్చి పారదర్శకమైన ముసాయిదా జాబితా రూపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. మరణించిన వారు, శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయిన వారు, ద్వంద్వ ఓటు హక్కు కలిగిన వారి పేర్లను తొలగించి, తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించనున్నట్లు పేర్కొన్నారు.ఎన్యూమరేషన్ ఫారంలో ఆధార్ నంబర్, మొబైల్ నంబర్‌తో పాటు తల్లి, తండ్రి లేదా సమీప బంధువుల ఓటరు గుర్తింపు కార్డు (ఈపిక్) నంబర్లను నమోదు చేయాలని సూచించారు. 2002 ఓటరు జాబితాలో మ్యాపింగ్ కాని వారు భారత ఎన్నికల సంఘం సూచించిన 11 ధ్రువీకరణ పత్రాల్లో ఏదో ఒకదాన్ని తప్పనిసరిగా సమర్పించాలని తెలిపారు.2002 ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో తెలుసుకోవడానికి ఓటర్లు https://voters.eci.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించి, 'Search Your Name in Last SIR' ఆప్షన్ ద్వారా తనిఖీ చేసుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ధనుంజయ, బీఎల్వోలు, బీఎల్ఏలు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 24న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాకు రాక

**జొన్నగిరి జీయో మైసూర్ గోల్డ్ మైన్స్ కంపెనీ పరిశీలన నిమిత్తం పర్యటన**

**ముఖ్యమంత్రి పర్యటనకు తగిన ఏర్పాట్లు చేయండి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి**





**కర్నూలు** : జూన్ 24న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లాకు రానున్నారని, పత్తికొండ నియోజకవర్గం జొన్నగిరి లో జీయో మైసూర్ గోల్డ్ మైన్స్ కంపెనీ పరిశీలన నిమిత్తం వస్తున్నారని ఈ పర్యటనకు కావలసిన ఏర్పాట్లు చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 24న పత్తికొండ నియోజకవర్గం జొన్నగిరిలోని జియో మైసూర్ గోల్డ్ మైన్స్ కంపెనీ పరిశీలన చేస్తారని కావున ముఖ్యమంత్రి స్థాయి పర్యటనకు తగిన ఏర్పాట్లు ఎటువంటి పొరపాట్లు లేకుండా చేయాలని సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు.జొన్నగిరిలో హెలికాప్టర్ ల్యాండ్ అయినప్పటి నుండి పబ్లిక్ మీటింగ్ ముగించుకుని తిరిగి విజయవాడ బయలుదేరేంతవరకు ముఖ్యమంత్రి కి అవసరమైన అన్ని సౌకర్యాలు కలుగజేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన కొరకు ఆరు స్టాల్స్ ఏర్పాటు చేసి అందులో వివరాలు ఉండేలాగా పొరపాట్లు లేకుండా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అడ్వాన్స్ లైఫ్ సపోర్టింగ్ సిస్టంలు మూడు ప్రదేశాలలో అంబులెన్స్ లతో ఉండాలని , లైవ్ బ్లడ్ డోనర్ , కార్డియో , న్యూరో స్పెషలిస్టులు , ల్యాబ్ టెక్నీషియన్లు కూడా అందుబాటులో ఉండేలాగా చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులను ఆదేశించారు.పి జి ఆర్ ఎస్ రిజిస్ట్రేషన్ కౌంటర్ ఏర్పాటు చేయాలని ఎంప్లాయిమెంట్ అధికారిణి ని ఆదేశించారు. ఆర్ అండ్ బి , పంచాయతీరాజ్ అధికారులను రోడ్లు , బారికేడింగ్ , హెలిపాడ్ , బహిరంగ సభ స్థలం పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని , ట్రాన్స్కో అధికారులను నిరంతర కరెంటు సరఫరా చర్యలు , త్రాగునీరు , టాయిలెట్స్ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఎస్ ఈ ఆర్డబ్ల్యూఎస్ మనోహర్ ను ఆదేశించారు.ఈ సమావేశానికి జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ , డిఆర్ఓ వెంకట నారాయణమ్మ , ఆర్ అండ్ బి ఎస్ ఈ మహేశ్వర్ రెడ్డి , జిల్లా పరిషత్ సీఈవో వెంకటరమణారెడ్డి , జి జి హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు , డి ఎం హెచ్ ఓ డాక్టర్ కామేశ్వర ప్రసాద్ , డాక్టర్ భాస్కర్ , డి సి హెచ్ ఎస్ డాక్టర్ జఫరుల్లా , డ్వామా పిడి నరసింహారెడ్డి డిఇఓ నాగరాజు , ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ దీప్తి , ఆర్డీవో పత్తికొండ చిన్న ఓబులేసు,డిటిసి శాంతకుమారి, ఐసిడిఎస్ పిడి విజయ , ఎస్ జి ఎస్ డబ్ల్యు అధికారి భాస్కర్ నాయుడు , ఏడి హార్టికల్చర్ రాజ కృష్ణ రెడ్డి , ఈడి సోషల్ వెల్ఫేర్ తులసిదేవి , డిఆర్డిఏ పిడి రమణారెడ్డి , జిల్లా పరిశ్రమల అధికారి అశోక్ కుమార్ , ఏపీఎంఐపి పిడి సుధాకర్ , సి పి ఓ భారతి , దేవాదాయ శాఖ ఏసి సుధాకర్ రెడ్డి , డిడి మైన్స్ నాగిణి , ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్ , డి పి ఓ భాస్కర్ , ఆర్టీసీ ఆర్ఎం వెంకటేశ్వర్లు , మొదలగు అధికారులు పాల్గొన్నారు.

# పూడికతీత పనులు ముమ్మరంగా చేపట్టాలి

**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**



**కర్నూలు** : నగరంలో పూడికతీత పనులు ముమ్మరంగా చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశించారు. సోమవారం కిడ్స్ వరల్డ్ సర్కిల్, వడ్డేగిరి, బంగారుపేట, గాంధీనగర్, ఆనంద్ టాకీస్ జంక్షన్, సీతారాంనగర్, రామలింగేశ్వర ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. వర్షం ఎప్పుడు కురిసినా డ్రైనేజీ వ్యవస్థలో వర్షపు నీరు సజావుగా ప్రవహించేలా అవసరమైన పూడికతీత పనులు చేపట్టాలని ఆదేశించారు. రూ.2.39 కోట్ల వ్యయంతో 134.28 కిలోమీటర్ల మేర ప్రత్యేక పూడికతీత పనులు చేపట్టినట్లు వెల్లడించారు. అందులో ప్రధాన కాలువల్లో పూడికతీతకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. అదే విధంగా కె.సి. కెనాల్‌లో రూ.10 లక్షల వ్యయంతో 3.5 కిలోమీటర్ల మేర స్వచ్ఛత పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రతి రోజూ మధ్యాహ్నం అంతర్గత డ్రైనేజీ కాలువల్లో పూడికతీత పనులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు నగరపాలక యంత్రాంగం చేస్తున్న శ్రమను, పూడిక పేరుకుపోవడం వల్ల కలిగే అనర్థాలను గ్రహించి డ్రైనేజీ కాలువల్లో చెత్తాచెదారం వేయొద్దని కోరారు. మున్సిపల్ సిబ్బందికే వ్యర్థాలను అందించాలని, ఒకవేళ సిబ్బంది రాకపోతే 18004259766 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని కమిషనర్ సూచించారు.కార్యక్రమంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు అనిల్, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుల పరిష్కారంలో వేగం పెంచాలి

**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

**'ఫిర్యాదుల స్వీకరణ'కు 19 అర్జీలు**



**కర్నూలు** : ప్రజల నుండి వచ్చే ఫిర్యాదుల పరిష్కారంలో మరింత వేగవంతం పెంచాలని, నిర్దేశిత గడువు చివరి వరకు వేచి ఉండొద్దని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సూచించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిం చారు. వివిధ కాలనీలకు చెందిన ప్రజల నుండి 19 ఫిర్యాదులు వచ్చాయి. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీనిచ్చారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, ఇంచార్జీ సిటి ప్లానర్ వెంకటరమణ, మేనేజర్, ఆర్వో జూనైద్, ఎంఈ మనోహర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి నిమ్మలను కలిసిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



**కర్నూలు** : రాష్ట్ర జనవనరుల శాఖ మంత్రి మరియు జిల్లా ఇంచార్జి మంత్రి నిమ్మల రామానాయుడుని ఎంపీ బస్తిపాటి నాగరాజు మర్యాదపూర్వకంగా కలిశారు..రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా కర్నూలు నగరంలో నిర్వహిస్తున్న విజయోత్సవ సభలో పాల్గొనేందుకు ప్రభుత్వ అతిథి గృహంకు విచ్చేసిన మంత్రి రామానాయుడుని కలిసి శాలువాతో సన్మానించారు..ఈ సందర్భంగా ఎంపీ విజయోత్సవ సభ పై మంత్రితో చర్చించారు.

# వైశ్యులకు టీడీపీ కూటమి లోనే న్యాయం

**కార్పొరేషన్ డైరెక్టర్ నాగేంద్ర**



**కర్నూలు** : ఆర్య వైశ్యులకు టీడీపీ కూటమి ప్రభుత్వమే సముచిత స్థానం కల్పించిందని ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నంద్యాల నాగేంద్ర అన్నారు. తాడేపల్లిలో సజ్జల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో 'వైసీపీలోనే వైశ్యులకు న్యాయం జరిగిందని' చెప్పడంపై ఆయన మండిపడ్డారు. వైసీపీ నేతల వ్యాఖ్యలు 'దెయ్యాలు వేదాలు వల్లించినట్లు' ఉన్నాయని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో వైశ్యులకు దక్కిన పదవులు చూడాలని, అమరావతిలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి 6 ఎకరాలు కేటాయించిన ఘనత కూడా కూటమి ప్రభుత్వానిదేనని నాగేంద్ర తెలిపారు.

# కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వం

**తెలుగుదేశం పార్టీ నాయకులు కప్పట్రాళ్ల మల్లికార్జున**



**కర్నూలు** : దేవనకొండ మండల పరిధిలోని కప్పట్రాళ్ల గ్రామం రైతు సేవ కేంద్రం నందు సోమవారం నాడు రైతులకు ప్రభుత్వం రాయితీపై అం దించే ఎరువులు మరియు వేరు శనగ విత్తనములు పంపిణీ కార్యక్రమం జరిగి నది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ నాయకులు కప్పట్రాళ్ల మల్లికార్జున హాజరై రైతులకు ఎరువులు విత్తనములు పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రైతులకు పెద్దపీట వేస్తూ అనేక కార్యక్రమాలు చేపట్టిందని రైతులకు ట్రాక్టర్లు, ట్రాక్టర్ పనిముట్లు, స్ప్రేయర్లు, గోకులం షెడ్లు, హార్టికల్చర్ రైతులకు ,ప్యాక్ హౌస్ లు, అన్నదాత సుఖీభవ లాంటి అనేక కార్యక్రమాలు చేపట్టిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సురేంద్రనాయుడు, పెద్ద కౌలుట్లయ్య. వెంకటేష్, ఎర్ర కౌలుట్ల, చాకలి లక్ష్మన్న, సుంకన్న, శివలింగడు, తిప్పన్న, గిడ్డయ్య, హార్టికల్చర్ అసిస్టెంట్ నాగన్న, అగ్రికల్చర్ అసిస్టెంట్ రంగన్న, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ మెట్రో ''బెంచ్‌మార్క్' ధరల కంటే అంచనా వ్యయం ఎందుకు పెరిగింది'

**మెట్రో రెండో దశపై కేంద్రం సందేహాలు**

**మెట్రో రెండో దశలో బెంచ్‌మార్క్ ధరలకు పెరిగిన అంచనా వ్యయం**

**ఈ సందేహాలకు లిఖిత పూర్వక సమాధానాలు ఇచ్చిన తెలంగాణ**

**అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి**

**పాతబస్తీ మెట్రోపై ప్రశ్నలు**



హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశపై కేంద్ర ప్రభుత్వం అడిగిన సందేహాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర వివరణలు పంపింది. కారిడార్ల వారీగా సమాధానాలు ఇస్తూ మున్సిపల్, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ తాజాగా లేఖ పంపింది. సత్వరం మెట్రో విస్తరణకు అనుమతులు మంజూరు చేయాలని కేంద్రాన్ని మరోసారి కోరింది. ఎల్అండ్‌టీ కంపెనీ నుంచి మెట్రోరైలు మొదటి దశ స్వాధీనం తర్వాత రాష్ట్ర ప్రభుత్వం రెండో దశ-ఏ, బీ కారిడార్లలో మార్పులు చేసి కేంద్రానికి పంపించింది.కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ కోరినట్లు ఫ్యూచర్ సిటీ మెట్రోరైలు కారిడార్‌ను రెండో దశ నుంచి రాష్ట్ర ప్రభుత్వం తేసేసింది. దానిని మూడో దశకు మార్చింది. ప్రస్తుతానికి రెండో దశలో ఏడు కారిడార్ల పాజెక్టు సమగ్ర వివరాలను మాత్రమే కేంద్రానికి పంపింది. వీటిని పరిశీలించిన కమిటీ మెట్రో బెంచ్‌మార్క్ ధరల కంటే ప్రతిపాదిత నిర్మాణ వ్యయం ఎక్కువగా ఉండటంపై పలు సందేహాలను వ్యక్తం చేసింది. ఎక్కువగా పాతబస్తీలో నిర్మించబోయే మెట్రోరైలు కారిడార్‌పై ప్రశ్నలు అడిగింది. ఇక్కడ ఎందుకు ఎక్కువ ఖర్చు అవుతుందని సందేహం వ్యక్తం చేసింది. ఆ వ్యయాన్ని సమర్థిస్తూ సంబంధిత కారణాలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వివరించింది.మెట్రోరైలు పాలసీ, మార్గదర్శకాల ప్రకారం మెట్రో ప్రాజెక్టుల ఎకనామిక్ ఇంటర్నల్ రేట్ ఆఫ్ రిటర్న్(ఈఐఆర్ఆర్) కనీసం 14 శాతందా ఉండాలని నిబంధన ఉంది. ట్రాఫిక్ రద్దీ తగ్గడం, వాహనాను నుంచి కర్బన ఉద్గారాల తగ్గింపు, ప్రయాణ సమయం ఆదా, రహదారి ప్రమాదాల నివారణ వంటి సానుకూల ప్రయోజనాల ఆధారంగా ఈఐఆర్ఆర్‌ను లెక్కగడతారు. హైదరాబాద్ మెట్రో రెండో దశలోని ఏడు కారిడార్లు ఈ పరిమితిని మించే 14 నుంచి దాదాపు 20 శాతం వరకు ఈఐఆర్ఆర్‌ను కలిగి ఉన్నాయి. రెండో దశలోని ఏడు కారిడార్లలో నాలుగు నేరుగా మొదటి దశ కారిడార్లకు పొడిగింపుగా(కొనసాగింపుగా) ఉన్నాయి. ఈ కనెక్టివిటీతో ప్రయాణికుల సంఖ్య పెరగడమే కాకుండా మొత్తం నెట్‌వర్క్ అంతటా అధిక ఆదాయం లభిస్తుందని అంచనా వేశామని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రం వివరించింది.మెట్రో మొదటి దశలో ఉపయోగిస్తున్న థేల్స్(ప్రస్తుతం హిటాచీ) సీబీటీసీ సిస్టంనే రెండో దశలోని పొడిగింపు కారిడార్లలో ఉపయోగించాల్సి ఉంటుంది. వారిచ్చే సాఫ్ట్‌వేర్‌పై ఆధారపడాల్సి రావడంతో సిగ్నలింగ్‌లో 50 శాతం, టెలికాంలో 25 శాతం అదనపు వ్యయాలను పరిగణనలోకి తీసుకున్నామని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి వివరించింది.ప్రధాన జంక్షన్లు, యుటిలిటీ కారిడార్ల వద్ద మెట్రో నిర్మాణానికి ప్రత్యేక స్పాన్‌లు అవసరం. ఈ కారణంగా వయాడక్ట్ ఖర్చులో 5 శాతం అదనంగా కేటాయించామని రిపోర్టులో రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది.రోడ్ ఓవర్ బ్రిడ్జి(ఆర్వోబీ)ల కారణంగానూ వ్యయం పెరిగింది. ఆరాంఘర్, శంషాబాద్, సుచిత్ర జంక్షన్, లోతుకుంట, అల్వాల్‌లలో ఒక్కో ఆర్వోబీ నిర్మాణానికి మెట్రో మొదటి దశ అనుభవంతో ఒక్కోదానికి రూ.25 కోట్ల ఖర్చు అవుతుందని అంచనా వేశారు.అత్యవసర పరిస్థితుల్లో మెట్రో రైళ్లను నిలిపేందుకు, రద్దీ వేళల్లో రైళ్ల నిర్వహణ సౌలభ్యం కోసం జేబీఎస్-మేడ్చల్, జేబీఎస్-శామీర్‌పేట, నాగోల్ - శంషాబాద్ ఎయిర్‌పోర్టు కారిడార్లలో అదనపు పాకెట్ ట్రాక్‌ల నిర్మాణానికి ప్రతిపాదనలు ఉన్నాయి. చాంద్రాయణగుట్ట వద్ద మెట్రో మళ్లేందుకు 620 మీటర్ల రివర్సల్ ట్రాక్‌ను సైతం ప్రతిపాదించారు. వీటితో ఖర్చు మరింత పెరుగుతోంది.

# ఏపీలో ఎల్ నినో ప్రభావం

**పశుగ్రాస కొరతకు పరిష్కారం ఏం చేయాలి**

**ముంచుకొస్తున్న ఎల్ నినో ముప్పు**

**ఇప్పటికే 4.5 లక్షల టన్నుల పశుగ్రాసం కొరత**

**పరిస్థితి దిగజారకుండా ఉండాలంటే వెంటనే ఆ దిశగా కార్యాచరణ అవసరం**




ఏపీలో ఇప్పటికే నాలుగున్నర లక్షల టన్నులకు పైగా పశుగ్రాసం కొరత అనేది ఏర్పడింది. మరొకవైపు ఎల్‌నినో ప్రభావంతో జూన్ నెలలోనూ వడగాలుల తీవ్రత ఉంటుందని, సెప్టెంబరు వరకు వర్షపాతం సైతం సాధారణం కంటే తక్కువ మోతాదులో ఉండొచ్చని ఈ సందర్భంగా వాతావరణశాఖ వివరించింది.ఈ తరహా పరిస్థితుల్లో పశువులు మేత కోసం అల్లాడిపోయే పరిస్థితులనేవి ఎదురుకాకుండా ఎటువంటి రక్షణ చర్యలు చేపట్టాలి, వేసవి సీజన్ కోసమని ఈ జూన్ వరకు పశుసంవర్ధకశాఖ రూపొందించిన సమగ్ర ప్రణాళికనే వచ్చే మూడు, నాలుగు నెలల వరకు అసలు సరిపోతుందా, దాదాపు 40 లక్షల మంది రైతుల వద్ద కోటికిపైగా పశువులుండగా, వాటికి సెప్టెంబరు నుంచి అక్టోబరు వరకు పశుగ్రాసం కొరతనేది రాకుండా ఉండాలంటే నిర్దిష్టమైన సూక్ష్మస్థాయి కార్యాచరణ అవసరమనే అభిప్రాయాన్ని చెప్పకతప్పదు.రూ.700 కోట్ల ఖర్చవుతుందని అంచనా: దీని ప్రకారం ఉపాధిహామీ పథకం ద్వారా మొత్తం 3,450 ఎకరాల ప్రైవేటు భూముల్లో పశుగ్రాస సాగు చేపడుతున్నామని గత నెలలో జరిగిన కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు దృష్టికి అధికారులు తీసుకువెళ్లారు. ఇందుకోసం రూ.700 కోట్ల వరకు ఖర్చవుతుందని అంచనా వేశారు. దీనిపై సీఎం స్పందిస్తూ రూ.1000 కోట్ల ఖర్చు అయినా సరే పశుగ్రాస కొరత మాత్రం ఏ మాత్రం రాకుండా చర్యలను తీసుకోండని అధికారులను ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావం చూపినప్పటికీ ఇబ్బంది రాకూడదని చంద్రబాబు ఆ సమీక్షలో స్పష్టం చేయడం గమనార్హం.అయితే దీని ప్రకారం సీఎం ఆదేశాలను అనుసరించి ఆ దిశగా పశుసంవర్ధకశాఖ గ్రామీణాభివృద్ధిశాఖతో సమన్వయం చేసుకుని సత్ఫలితాలను సాధించగలదో లేదో చూడాల్సి ఉంది. దీనికి కారణం చంద్రబాబు చెప్పి దాదాపు నెల అవుతున్నా సరే ఆ దిశగా అధికారుల అడుగులు లేకపోవడమే. ప్రకృతి సేద్యం కింద దాదాపు 7 లక్షల ఎకరాల్లో పశుగ్రాస సాగును చేపట్టారు. తద్వారా ఈ నెల్లో సుమారు 28 లక్షల టన్నుల మేత అనేది వస్తుందని అధికారులు భావిస్తున్నారు. అదే విధంగా 75% రాయితీపై 1,900 టన్నుల వరకు పశుగ్రాస విత్తనాలను సైతం సరఫరా చేశారు. దీనితో పాటు దాదాపు 9.56 లక్షల టన్నుల పశుగ్రాసం వస్తుందని, దీని ద్వారా వేసవి వరకు మాత్రమే సరిపోతుందని అంచనాలను అధికారులు వేయడం గమనార్హం.రాయితీతో ఇచ్చేందుకు రూ.150 కోట్లు! అదే విధంగా పాలను ఇచ్చే పశువుల కోసం రాయితీపై 14,440 టన్నుల దాణా పంపిణీ చేస్తున్నారు. ఇక బీపీఎల్ రైతులకు రూ.19.48 కోట్లతో 17,549 టన్నుల మేతను ఆగస్టు వరకు పంపిణీ చేసేందుకు అధికారులు ఏర్పాట్లను ముమ్మరం చేస్తున్నారు. దాదాపు 5 లక్షల మంది బీపీఎల్ రైతులకు సంబంధించిన పశువులకు సమీకృత దాణాను 50% రాయితీతో అందించేందుకు మొత్తం రూ.150 కోట్లు విడుదల చేయాల్సిందిగా పశుసంవర్ధకశాఖ ప్రభుత్వానికి ఇటీవల ప్రతిపాదనలను అందించింది. దీనిపై అధిష్ఠానం నుంచి ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.ప్రధానంగా 400-500 కేజీల బరువు ఉండేటటువంటి గేదె రోజుకు దాదాపు 20-25 కేజీల పచ్చగడ్డి, 5 కేజీల ఎండుగడ్డి, 3-5 కేజీల దాణాను ఆహారంగా తీసుకుంటుంది. రైతుసేవా కేంద్రాల వారీగా ఎన్ని పశువులున్నాయి, అక్కడ పశుగ్రాస నిల్వలు ఏ మోతాదులో ఉన్నాయి, ఎన్ని రోజుల వరకు ఆ నిల్వలు సరిపోతాయి, సెప్టెంబరు నుంచి అక్టోబరు వరకు ఇంకా ఏ మాత్రం పశుగ్రాసం అదనంగా అవసరం పడొచ్చనే తదితర విషయాలను ఇంకా తేల్చాలి.పశువుల మేతకు ఇబ్బంది రాకుండా: ఈ గ్యాప్ భర్తీకి పశుసంవర్ధకశాఖ అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేయాలి. ఇలాగైతేనే ఎల్‌నినో ప్రభావమున్నా పశుగ్రాసానికి ఇబ్బందులు లేకుండా చేయొచ్చు. హరిత గోపాలం పథకం కింద రైతులు పెద్దసంఖ్యలో పశుగ్రాస క్షేత్రాలు, మేత నర్సరీలను ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాల్సిన అవసరమూ ఎంతైనా ఉంది.

# టీజీ-20 లీగ్ ప్రారంభానికి రంగం సిద్ధం

**ప్రాక్టీస్ సెషన్లు మొదలుపెట్టిన జట్లు**

**అన్ని ఫ్రాంచైజీలు టైటిల్ గెలుపే**

**లక్ష్యంగా ముమ్మరంగా కసరత్తు**

**తొలి మ్యాచ్ పాలమూరు స్ట్రైకర్స్‌తో**

**ఖమ్మం ఏసెస్**

**క్రేజ్ పెంచేందుకు ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాల్లో డ్రోన్ షో ఏర్పాటు**

**టీజీ 20 లీగ్ 2026**




హైదరాబాద్‌లో ఐపీఎల్ తరహాలో క్రికెట్ సందడి మొదలుకానుంది. యువ ప్రతిభను వెలికి తీయడంతో పాటు తెలంగాణ క్రికెట్‌కు కొత్త ఉత్సాహం తీసుకురావాలనే లక్ష్యంతో హెచ్‌సీఏ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న టీజీ-20 లీగ్ ప్రారంభానికి రంగం సిద్ధమైంది. జట్ల ఎంపిక, ప్లేయర్ల వేలం ఇప్పటికే పూర్తి కాగా, ప్రాక్టీస్ సెషన్లతో క్రికెట్ హవా కనిపిస్తోంది. అన్ని ఫ్రాంచైజీలు టైటిల్ గెలుపే లక్ష్యంగా ముమ్మరంగా కసరత్తు చేస్తున్నాయి.హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న టీజీ-20 లీగ్ ఈ నెల 21 నుంచి ప్రారంభం కానుంది. ఐపీఎల్ తరహాలో రూపొందించిన టోర్నీలో యువ ఆటగాళ్లు ప్రతిభను నిరూపించుకోనున్నారు. ఇప్పటికే ఆటగాళ్ల వేలం పూర్తి కాగా, అన్ని జట్లు ప్రాక్టీస్ సెషన్లు మొదలుపెట్టాయి. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ డ్రిల్స్‌తో ఆటగాళ్లు సాధన చేస్తున్నారు. కోచ్‌లు, సపోర్ట్ స్టాఫ్ పర్యవేక్షణలో మ్యాచ్ పరిస్థితులకు అనుగుణంగా ప్రాక్టీస్ చేస్తున్నారు. లీగ్‌కు మరింత క్రేజ్ తెచ్చేందుకు టీజీ 20 నిర్వాహకులు ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన డ్రోన్ షో ఆకట్టుకుంది.హైదరాబాద్ ఈ ఛాంపియన్స్, రంగారెడ్డి రైజర్స్, మెదక్ ఫాల్కన్స్, పాలమూరు స్ట్రైకర్స్, నల్గొండ నైట్స్, వరంగల్ వారియర్స్, కరీంనగర్ డైమండ్స్, ఖమ్మం ఏసెస్ జట్లు ఇప్పటికే నగరంలోని పలు మైదానాల్లో సాధన చేస్తున్నాయి. టోర్నీలో కీలక జట్టైన హైదరాబాద్ ఈ ఛాంపియన్స్ యాజమాన్యం 'ఉషోదయా ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్' తమ ఆటగాళ్లకు అత్యుత్తమ సౌకర్యాలు కల్పిస్తోంది. హెడ్ కోచ్ అనిరుధ్ పర్యవేక్షణలో ఆటగాళ్లందరూ ఉప్పల్ స్టేడియంలో కఠోర సాధన చేస్తున్నారు. టీజీ-20 లీగ్ నిర్వహణ మంచి పరిణామమని, యువ సత్తా బయటకు వస్తుందని జట్టులోని క్రీడాకారులు చెబుతున్నారు. హైదరాబాద్ జట్టుకు టైటిల్ అందించేందుకు వంద శాతం కృషి చేస్తామని చెబుతున్నారు."ఈ టీజీ-20 అనేది మొదటిసారి జరుగుతుంది. ముందు కూడా అనుకోలేదు టీజీ-20 అవుతుందని. ప్లేయర్స్‌కు ఇది మంచి అవకాశం. ఐపీఎల్ వంటి వాటికి సెలక్ట్ కావటానికి మంచి ప్లాట్‌ఫామ్ దొరికింది మాకు. స్టాఫ్ ఇంకా చాలా మంది సపోర్ట్ చేస్తున్నారు మాకు. మంచి ప్రాక్టీస్ కూడా దొరుకుతుంది.హైదరాబాద్ ఈ ఛాంపియన్స్ రూ.11 లక్షలకు దక్కించుకున్న అభిరథ్ రెడ్డిని సారథిగా నియమించింది. హైదరాబాద్ జట్టు మిగతా జట్ల కంటే బలంగా ఉందని పేరుకు తగ్గట్టుగానే ఛాంపియన్స్‌గా నిలుస్తామని కెప్టెన్ అభిరథ్‌రెడ్డి తెలిపారు. యువ ఆటగాళ్లతో హైదరాబాద్ జట్టు దృఢంగా ఉందని హెడ్ కోచ్ అనిరుధ్ పేర్కొన్నారు. ప్రతిష్టాత్మక హైదరాబాద్ ఈ ఛాంపియన్స్ జట్టుకు కోచ్‌గా ఉండటం ఆనందంగా ఉందని తెలిపారు. "హైదరాబాద్ ఈ ఛాంపియన్స్ టీమ్‌ను నేను ప్రెసెంట్ చేయటం సంతోషంగా ఉంది. నేనే కాదు నాతో పాటు యువ ఆటగాళ్లు కూడా హైదరాబాద్‌ను రిప్రెసెంట్ చేయటం సంతోషంగా భావిస్తున్నారు. వాళ్లు వారి వంతుగా కృషి చేయటానికి సిద్ధంగా ఉన్నారు. కొన్నిరోజులుగా వానలు కురుస్తుండటంతో కొన్ని సెషన్లు మిస్ అవుతున్నాం. అయినప్పటికీ ప్రాక్టీస్ బాగా జరుగుతోంది.క్రికెట్ అభిమానులను ఆకట్టుకునేలా టోర్నీ నిర్వహణకు హెచ్‌సీఏ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. ఉప్పల్ స్టేడియం వేదికగా జరగనున్న ఈ మ్యాచ్‌లన్నీ మధ్యాహ్నం 2.15, రాత్రి 7.15 గంటలకు షెడ్యూల్ చేశారు. తొలి మ్యాచ్‌లో పాలమూరు స్ట్రైకర్స్‌తో ఖమ్మం ఏసెస్ తలపడనుంది. ఈ నెల 23న హైదరాబాద్ ఈ ఛాంపియన్స్ పాలమూరు స్ట్రైకర్స్‌తో తొలి మ్యాచ్ ఆడనుంది.

# చాయ్ మాస్టర్లకు సీఈవో రేంజ్ ప్యాకేజీ

**కేఫ్ నీలోఫర్ సిబ్బంది జీతాలు తెలిస్తే షాకవ్వాల్సిందే!**


**ఉద్యోగులకు నెలకు రూ. 5 లక్షల జీతం ఇస్తున్నట్లు ఎండీ శశాంక్ వెల్లడి**

**సాఫ్ట్‌వేర్, సీఈవోల ప్యాకేజీలను మించిన వేతనాలుగా చర్చ**

**రుచి, నాణ్యతే తమ విజయ రహస్యమన్న కేఫ్ యాజమాన్యం**

**ఉద్యోగులను కుటుంబ సభ్యుల్లా చూసుకోవడమే తమ పాలసీ అని స్పష్టీకరణ**

**సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన నీలోఫర్ కేఫ్ వీడియో**




హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ నీలోఫర్ కేఫ్ గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. దశాబ్దాలుగా తనదైన రుచితో నగరవాసులను ఆకట్టుకుంటున్న ఈ కేఫ్, ఇప్పుడు తన ఉద్యోగులకు ఇస్తున్న జీతాల విషయంలో సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. కేఫ్‌లో పనిచేసే సిబ్బందికి నెలకు ఏకంగా రూ. 5 లక్షల వరకు జీతం ఇస్తున్నట్లు వెల్లడి కావడంతో ఐటీ ఉద్యోగులు, కార్పొరేట్ సీఈవోలు సైతం ఆశ్చర్యపోతున్నారు.నీలోఫర్ కేఫ్ అధినేత బాబూరావు కుమారుడు, కేఫ్ మేనేజింగ్ డైరెక్టర్ అయిన అనుమల శశాంక్ ఇటీవల ఓ బిజినెస్ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ కేఫ్ విజయ రహస్యాలను, వ్యాపార వ్యూహాలను పంచుకున్నారు. ఇందులో భాగంగా ఆయన తమ ఉద్యోగుల జీతభత్యాల గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. "సాధారణంగా ఒక కేఫ్ సిబ్బందికి నెలకు రూ. 50 వేల వరకు జీతం ఇస్తారు. కానీ, మా నీలోఫర్ కేఫ్‌లో ఏడాదికి రూ. 60 లక్షల ప్యాకేజీ, అంటే నెలకు రూ. 5 లక్షల వరకు జీతం తీసుకునే వారు కూడా ఉన్నారు" అని శశాంక్ తెలిపారు.ఒక కేఫ్‌లో పనిచేసే సిబ్బందికి ఇంత భారీ మొత్తంలో జీతాలు ఇవ్వడం వెనుక బలమైన కారణం ఉందని శశాంక్ వివరించారు. "మా నాన్నగారు బాబూరావు ఎప్పుడూ 'కస్టమర్ దేవుడైతే, ఉద్యోగి మా కుటుంబ సభ్యుడు' అని చెబుతుంటారు. మేము ఆ మాటకు కట్టుబడి ఉన్నాం" అని ఆయన అన్నారు. దశాబ్దాలుగా ఒకే రకమైన రుచి, నాణ్యతను అందించడమే నీలోఫర్ కేఫ్ ప్రత్యేకత అని, ఆ రుచికి అలవాటుపడిన కస్టమర్లు వేరే చోటికి వెళ్లరని ఆయన పేర్కొన్నారు.ఈ ప్రత్యేకమైన రుచిని కాపాడేది తమ దగ్గర పనిచేసే చాయ్, బిస్కట్ తయారీ మాస్టర్లేనని శశాంక్ స్పష్టం చేశారు. వేలాది మంది కస్టమర్ల ఒత్తిడిని తట్టుకుంటూ, రుచిలో ఎలాంటి మార్పు రాకుండా పనిచేసే వారి నైపుణ్యానికి, శ్రమకు తగిన ప్రతిఫలం ఇవ్వాలన్నదే తమ ఉద్దేశమని తెలిపారు. అత్యంత నైపుణ్యం కలిగిన ఆ మాస్టర్లు కేఫ్ వదిలి వెళ్లకుండా వారిని సొంత కుటుంబ సభ్యుల్లా చూసుకుంటామని, అందుకే వారికి కార్పొరేట్ స్థాయి ప్యాకేజీలు అందిస్తున్నామని ఆయన వివరించారు. ఈ వ్యాఖ్యలతో వ్యాపారంలో నాణ్యతను కాపాడటానికి ఉద్యోగుల పాత్ర ఎంత కీలకమో నీలోఫర్ కేఫ్ నిరూపిస్తోందని నెటిజన్లు ప్రశంసిస్తున్నారు.

# వైజాగ్ ఎయిర్‌పోర్ట్ తరలింపు

**80 ఏళ్ల జ్ఞాపకాలకు వీడ్కోలు!**

**80 ఏళ్ల క్రితం ఒక చిన్న విమానాశ్రయంగా ఏర్పాటు**

**అనేక మధుర జ్ఞాపకాలతో ముడిపడి ఉన్న విశాఖ ఎయిర్‌పోర్టు**

**త్వరలో భోగాపురానికి తరలింపు**



ప్రతి ప్రదేశానికీ ఒక చరిత్ర ఉంటుంది. అంతేకాకుండా, దానితో ముడిపడి ఉన్న ప్రత్యేక అనుభూతులు, అనుభవాలు తరచుగా మనకు ఉంటాయి. ఒక ప్రదేశం ఇకపై అక్కడ ఉండదని హఠాత్తుగా తెలిస్తే. ఊహించుకుంటుంటేనే మనసంతా ఏదోలా ఉంది కదూ. విశాఖపట్నం వాసులు ప్రస్తుతం సరిగ్గా ఇదే బాధను అనుభవిస్తున్నారు. విశాఖపట్నం విమానాశ్రయానికి 80 ఏళ్ల చరిత్ర ఉంది. ఇది త్వరలో భోగాపురానికి తరలిస్తున్నారనే విషయాన్ని జీర్ణించుకోవడం నగరవాసులకు కష్టంగా ఉంది. వారికీ ఈ విమానాశ్రయానికీ మధ్య అంతటి బలమైన భావోద్వేగ అనుబంధం ఉంది. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో ఒక చిన్న సైనిక విమాన స్థావరంగా ప్రారంభమైన ఇది, కాలక్రమేణా ఆంధ్రప్రదేశ్‌లోనే రెండవ అతిపెద్ద అత్యంత కీలకమైన అంతర్జాతీయ విమానాశ్రయంగా రూపాంతరం చెందింది.క్రమంగా సాగిన అభివృద్ధి: విశాఖపట్నం విమానాశ్రయానికి పునాది 1941లో, రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో పడింది. రాయల్ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అవసరాల కోసం బ్రిటిష్ పాలకులు ఈ విమాన స్థావరాన్ని నిర్మించారు. రన్‌వే నిర్మాణ బాధ్యతను 'వింటేజ్ ఆర్కిటెక్ట్'గా పేరున్న ముప్పిడి కుటుంబానికి అప్పగించారు, దీనిని 45 రోజుల్లో పూర్తి చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించారు. వారు కొండ ప్రాంతాన్ని వేగంగా చదును చేసి, నిర్ణీత గడువు కంటే ముందే రన్‌వే నిర్మాణాన్ని పూర్తి చేశారు.1954లో పౌర విమాన కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. అయితే ఆ సమయంలో విమాన రాకపోకలకు పరిమిత అనుమతులు మాత్రమే ఉండేవి. 1981లో పూర్తి స్థాయి వాణిజ్య విమాన సేవలు మొదలయ్యాయి. దీంతో ఇది పూర్తి స్థాయి పౌర విమానాశ్రయంగా తన కార్యకలాపాలను ప్రారంభించింది. ఎనిమిది దశాబ్దాల పాటు విశాఖపట్నం ప్రజలకు ఎన్నో మధుర జ్ఞాపకాలను అందించిన ఈ విమానాశ్రయం, తన ప్రయాణాన్ని ముగించి నౌకాదళం చేతుల్లోకి వెళ్లనుంది.వ్యూహాత్మక భద్రతా కారణాల దృష్ట్యా 1986లో ఈ విమానాశ్రయం భారత నౌకాదళం నియంత్రణలోకి వచ్చింది. 1991లో దీనికి అని పేరు పెట్టారు. అప్పటి నుంచి పౌర విమాన సేవలను కొనసాగిస్తూనే ఇది నౌకాదళం పర్యవేక్షణలో పనిచేస్తోంది. పాత రన్‌వే పొడవు కేవలం 6,000 అడుగులు మాత్రమే ఉండటంతో, పెద్ద విమానాలు దిగడంలో ఇబ్బందులు ఎదురయ్యేవి. ఈ సమస్యను పరిష్కరించడానికి, 10,007 అడుగుల పొడవైన రన్‌వేను నిర్మించి, జూన్ 15, 2007న ప్రారంభించారు.ఇది బోయింగ్ 737 ఎయిర్‌బస్ 320 వంటి పెద్ద వాణిజ్య విమానాల రాకపోకలకు మార్గం సుగమం చేసింది. రూ.95 కోట్ల వ్యయంతో నిర్మించిన సరికొత్త సమీకృత ప్రయాణికుల టెర్మినల్ భవనం ఫిబ్రవరి 20, 2009న ప్రారంభించారు. రాత్రి వేళల్లో విమానాలు దిగడానికి వీలు కల్పించే సాంకేతికత అయిన 'ఇన్‌స్ట్రుమెంట్ ల్యాండింగ్ సిస్టమ్' 2012లో అందుబాటులోకి వచ్చింది. అదే సంవత్సరంలో, ఎయిర్ ఇండియా సింగపూర్‌కు తన తొలి అంతర్జాతీయ విమాన సేవను ప్రారంభించడంతో విశాఖపట్నం ప్రపంచ విమానయాన చిత్రపటంలో స్థానం సంపాదించుకుంది.

# ఈ పండు చిన్నగా ఉన్నా చేసే మేలు మాత్రం చాలా పెద్దది వైరస్‌లు కూడా దగ్గరికి రావు



ఈ పండ్లలో విటమిన్ సి స్థాయి ఎక్కువగా ఉంటుంది. ఈ విటమిన్ వల్ల తెల్లరక్త కణాలు పెరుగుతాయి. రోగనిరోధక శక్తి బాగా పని చేస్తుంది. దీని వల్ల వైరస్, బ్యాక్టీరియా వల్ల వచ్చే ఇన్ఫెక్షన్ల నుంచి దూరంగా ఉండవచ్చు. లీచీలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలో కణాలను రక్షిస్తాయి. ఫ్రీ రాడికల్స్ దాడికి గురైన కణాలు బలహీనపడకుండా చూస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీని వల్ల వృద్ధాప్యం ఆలస్యం అవుతుంది. లీచీ తినడం వల్ల జీర్ణక్రియ మెరుగవుతుంది. అజీర్తి, మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయి. కడుపు హాయిగా ఉంటుంది. కడుపు నుంచి వెలువడే జ్యూసులు సమతుల్యంగా పని చేస్తాయి. ఫలితంగా జీవక్రియ సరిగా సాగుతుంది. లీచీ పండ్లు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఇవి రక్తంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను కరిగిస్తాయి. బీపీ స్థాయిని నియంత్రణలో ఉంచుతాయి. గుండెపై ఒత్తిడి తగ్గుతుంది. దీని వల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశాలు తగ్గుతాయి. ఈ పండ్లలో కేలరీలు తక్కువగా ఉంటాయి. పోషకాలు మాత్రం ఎక్కువగా ఉంటాయి. ఇది బరువు తగ్గే వారు తినేందుకు మంచి ఆప్షన్. ఆకలి అదుపులో ఉంటుంది. శక్తి తగ్గకుండా ఉండేలా చేస్తుంది. లీచీ తినడం వల్ల రక్తప్రసరణ బాగా జరుగుతుంది. ఇందులో కాపర్, ఐరన్ ఎక్కువగా ఉంటాయి. ఈ ఖనిజాలు రక్తం ద్వారా ఆక్సిజన్ సరఫరా చక్కగా జరిగేలా చేస్తాయి. శరీర భాగాలన్నిటికీ రక్తం సరిగ్గా చేరుతుంది. వేసవిలో డీహైడ్రేషన్ సమస్యకు లీచీ మంచి పరిష్కారం. ఇందులో నీరు, ఎలక్ట్రోలైట్స్ ఎక్కువగా ఉంటాయి. వీటి వల్ల శరీరం తేమగా ఉంటుంది. అలసట అనిపించదు. శరీరం ఫ్రెష్‌గా ఉంటుంది. లీచీలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు ఉండటం వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. ఇది చర్మంపై పేరుకున్న మురికిని తొలగిస్తుంది, కాంతిని పెంచుతుంది. అంతేకాకుండా మొటిమలు, ఇతర చర్మ సమస్యలు కూడా తగ్గుముఖం పడతాయి. లీచీ పండ్లు తినడం వల్ల మన శరీరానికి చాలా మంచి జరుగుతుంది. ఇందులో పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్లు, ఖనిజాలు సరైన మోతాదులో ఉంటాయి కాబట్టి వీటిని రోజూ తినడం చాలా మంచిది. తక్కువ క్యాలరీలు ఉండి ఎక్కువ ఆరోగ్యాన్నిచ్చే లీచీ పండ్లను అందరూ తరచుగా తినడానికి ప్రయత్నించాలి.

# ఈ పండు ఒక్కటి తింటే చాలు జబ్బులన్నీ దూరం క్షణంలో శక్తి రోజంతా హుషారుగా



సపోటా పండు ఆరోగ్యానికి అనేక లాభాలను ఇస్తుంది. ప్రతిరోజూ ఈ పండును ఆహారంలో చేర్చితే శరీరానికి అవసరమైన శక్తి, పోషకాలు అందుతాయి. జీర్ణక్రియ బాగా జరుగుతుంది. చర్మం, కళ్ళు, ఎముకల ఆరోగ్యం మెరుగవుతుంది. అన్ని వయసులవారు ఈ పండును నిత్యం తీసుకోవచ్చు. సపోటా తీయగా రుచిగా ఉండే పండు. ఇది ఆరోగ్యానికి బాగా ఉపయోగపడుతుంది. రోజు సపోటా తింటే రోగాలు దరిచేరవు. శరీరానికి కావలసిన శక్తిని కూడా ఇస్తుంది. పిల్లల నుంచి పెద్దల వరకూ ఈ పండు తినవచ్చు. సపోటాలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉన్నాయి. ఇవి శరీరానికి రక్షణగా పని చేస్తాయి. ఇన్‌ఫెక్షన్లు రాకుండా అడ్డుకుంటాయి. సపోటా లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణం బాగా జరిగేలా చేస్తుంది. మలబద్ధకం ఉండే వారికి ఇది చాలా మంచిది. అజీర్ణం సమస్యలు తగ్గుతాయి. ఆహారం సరిగ్గా అరిగేలా సహాయపడుతుంది. విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు చర్మానికి ఎంతో అవసరం. ఇవి సపోటాలో పుష్కలంగా ఉంటాయి. చర్మం తేలికగా కళ తప్పకుండా ఉండటానికి ఇవి ఉపయోగపడతాయి. చర్మం కాంతివంతంగా కనిపించేందుకు సహాయపడతాయి. సపోటాలో పొటాషియం ఎక్కువగా ఉంటుంది. ఇది రక్తపోటును సమతుల్యంగా ఉంచుతుంది. బీపీ ఎక్కువగా ఉండే వారు తినడం వల్ల మంచి ఫలితం కనిపిస్తుంది. గుండె ఆరోగ్యం బాగుండటానికి కూడా ఇది సహాయపడుతుంది. ఉదయాన్నే సపోటా తింటే శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. పని చేసే శక్తి పెరుగుతుంది. రోజంతా చురుకుగా ఉండేందుకు ఇది సహాయపడుతుంది. అలసట అనిపించకుండా ఉంటుంది. సపోటాలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. దీనివల్ల రక్తంలో చక్కెర స్థాయి అదుపులో ఉంటుంది. అధిక బరువు ఉన్నవారికి ఇది అనుకూలంగా పనిచేస్తుంది. తక్కువగా తిన్నా తృప్తిగా అనిపిస్తుంది. ఈ పండులో కాల్షియం, ఫాస్ఫరస్, ఐరన్ ఉండటం వల్ల ఎముకలకు బలం వస్తుంది. దంతాలు గట్టిగా మారతాయి. శరీర నిర్మాణం బలంగా ఉండేందుకు ఇది సహాయపడుతుంది. వయస్సు పెరిగిన వారికీ ఇది మంచిది. సపోటాలో విటమిన్ ఎ, బీటా కెరోటిన్ బాగా ఉంటాయి. ఇవి కంటి ఆరోగ్యానికి ఎంతో అవసరం. చూపు బలంగా ఉండేందుకు ఇవి సహాయపడతాయి. కంటి పొడి సమస్యలు తగ్గుతాయి. ఎక్కువగా స్క్రీన్ చూస్తున్న వారికి ఈ పండు మేలు చేస్తుంది.

# వేసవిలో డీలా పడకుండా ఉండాలంటే ఈ డ్రింక్ తప్పకుండా తీసుకోవాల్సిందే



వేసవి వేడిని తట్టుకోవడానికి సహజమైన చల్లదనాన్ని అందించే ఆహారాలు తీసుకోవడం అవసరం. అలాంటి వాటిలో కీరదోసకాయ రసం చాలా ఉపయోగకరమైనది. ఇది శరీరాన్ని చల్లగా ఉంచడమే కాకుండా జీర్ణం, నిద్ర, ఒత్తిడి సమస్యల నుంచి ఉపశమనం ఇస్తుంది. పిల్లల నుంచి వృద్ధుల వరకు అందరికీ ఇది ఉపయోగపడుతుంది.

**వేసవిలో డీలా పడకుండా ఉండాలంటే ఈ డ్రింక్ తప్పకుండా తీసుకోవాల్సిందే**

వేసవి కాలంలో శరీరాన్ని చల్లబరిచే పండ్లు, కూరగాయలూ తీసుకోవడం చాలా ముఖ్యం. అలాంటి వాటిలో కీరదోసకాయ రసం ముఖ్యమైనది. ఈ రసం తాగడం వల్ల శరీరానికి మంచిగా చలువ కలుగుతుంది. వేడి కారణంగా కలిగే అనేక సమస్యలకు ఇది ఉపశమనం ఇస్తుంది. కీరదోసకాయ రసం తీసుకుంటే మన మెదడు చురుకుగా పని చేస్తుంది. మనసు ఏకాగ్రతగా మారుతుంది. జ్ఞాపకశక్తి మెరుగవుతుంది. చదువు నేర్చుకునే విద్యార్థులు దీనిని తాగితే మంచి ఫలితం పొందగలరు. మొబైల్, టీవీ, పని ఒత్తిడి వల్ల ఆలోచనలు తారుమారవుతున్న ఈ రోజుల్లో ఇది సహాయపడుతుంది. ఈ రసం మానసిక ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. ఎప్పుడూ టెన్షన్‌తో ఉండే వ్యక్తులు కీరదోసకాయ రసం తాగితే మానసిక ప్రశాంతత పొందగలరు. ఇది శరీరాన్ని ప్రశాంతంగా ఉంచుతుంది. నిద్ర కూడా బాగా వస్తుంది. రోజూ ఉదయాన్నే తీసుకుంటే ఎక్కువ ప్రయోజనం ఉంటుంది. కీరదోసకాయ రసంలో ఉండే పీచు, నీరు జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. భోజనం తిన్న తర్వాత అజీర్ణం, కడుపు నొప్పి, కాన్స్టిపేషన్ వంటి సమస్యలుంటే దీనిని తాగడం వల్ల ఉపశమనం కలుగుతుంది. చిన్నపిల్లలకూ పెద్దలకూ కూడా ఇది ఉపయోగపడుతుంది. ఈ రసం ఎముకల ఆరోగ్యానికి మంచిది. ఇందులో ఉన్న ఖనిజాలు ఎముకలను బలంగా ఉంచుతాయి. వయస్సు పెరిగేకొద్దీ ఎముకలు బలహీనమవుతుంటే కీరదోసకాయ రసం సహాయపడుతుంది. ఇది ప్రత్యేకంగా మహిళలకు ఉపయోగపడుతుంది. ఈ రసం గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. అధిక రక్తపోటు ఉన్నవారికి ఇది మంచిది. రక్త ప్రవాహాన్ని సరిచేస్తుంది. గుండెకు మేలు కలిగించే పోషకాలు ఇందులో ఉన్నాయి. ఇది గుండె సంబంధిత రుగ్మతల నివారణకు తోడ్పడుతుంది. కీరదోసకాయ రసం కండరాలకు బలం ఇస్తుంది. వ్యాయామం చేసే వారు దీన్ని తాగితే శరీరానికి శక్తి లభిస్తుంది. శారీరక శ్రమ పెరిగినప్పుడు ఈ రసం తాగితే అలసట తగ్గుతుంది.

# వంట చేయడానికి ఎక్కువ టైమ్ పడుతోందా ఈ కిచెన్ హ్యాక్స్ తెలిస్తే నిమిషాల్లో రెడీ



ఉద్యోగం చేసే ఆడవారికే కాదు ఇంటి పట్టున ఉండే లేడీస్ కూడా ఈ పేరు వింటే కంగారు పడతారు. అదే ఈ రోజు ఏం వంట చేయాలి? అని.. వంట చేయడం అంత సులభం కాదు. అందులోనూ ఇంట్లో కాలేజీలు, ఆఫీసులకు వెళ్లేవారు ఉంటే ఇక ఆ హడావిడి మామూలుగా ఉండదు. మండే వచ్చిందంటే మొదలయ్యే ఈ హంగామా మళ్లీ వారాంతం వరకు ఆడవారిని పరుగులు పెట్టిస్తుంటుంది. అందుకే ఈ టిప్స్ పాటిస్తే మీ వంట సమయం చాలా తేలికగా మారుతుంది... గంటల తరబడి కిచెన్ లో చెమటలు కక్కుతూ వంట చేయడం భారంగా మారుతోందా? అయితే, వంటగదిలో రోజువారీ పనులను సులభతరం చేసేందుకు కొన్ని సృజనాత్మక కిచెన్ హ్యాక్స్ గురించి మీరు తెలుసుకోవాల్సిందే. ఈ హ్యాక్‌లు సాధారణ పద్ధతులతో సమయాన్ని ఆదా చేయడమే కాకుండా వంట చేసే సమయాన్ని సంతోషంగా మార్చుతాయి.

### ఉల్లిపాయలను సులభంగా కట్ చేయడం

ఉల్లిపాయలను కత్తిరించేటప్పుడు కళ్లు మండే సమస్యను తప్పించుకోవడానికి ఒక సులభమైన ఉపాయం ఉంది. ఉల్లిపాయలను కట్ చేయడానికి ముందు వాటిని పది నిమిషాల పాటు ఫ్రీజర్‌లో ఉంచితే, కళ్లలో నీరు రాకుండా సులభంగా కత్తిరించవచ్చు. ఈ ట్రిక్ వంటగదిలో సమయాన్ని ఆదా చేయడమే కాకుండా ఇబ్బందిని తగ్గిస్తుంది.

### టమోటాల తొక్క తీయడం

టమోటాలను సాస్‌లు లేదా కూరల కోసం ఉపయోగించేటప్పుడు తొక్క తీయడం కొంత శ్రమతో కూడుకున్న పని. దీన్ని సులభతరం చేయడానికి, టమోటాలను ముందుగా ముప్పై సెకన్ల పాటు వేడి నీటిలో ముంచి, ఆ తర్వాత చల్లని నీటిలో వేయాలి. ఈ పద్ధతితో తొక్క సులభంగా ఊడిపోతుంది, సమయం మరియు శ్రమ రెండూ ఆదా అవుతాయి.

### వెల్లుల్లి సులభంగా ఒలిచే ఉపాయం

వెల్లుల్లి తొక్క తీయడం చాలా మందికి కష్టమైన పనిగా అనిపిస్తుంది. ఈ సమస్యను అధిగమించడానికి, వెల్లుల్లి గుండ్లను పది నుండి పదిహేను సెకన్ల పాటు మైక్రోవేవ్‌లో ఉంచితే తొక్క సులభంగా వచ్చేస్తుంది. ఈ సులభమైన ట్రిక్ వంటలో వేగాన్ని పెంచుతుంది.

### మసాలాలను తాజాగా ఉంచడం

మసాలా పొడులు ఎక్కువ కాలం తాజాగా ఉండాలంటే వాటిని సరైన రీతిలో నిల్వ చేయడం ముఖ్యం. మసాలాలను గాలి చొరబడని డబ్బాలలో ఉంచి, ఫ్రిజ్‌లో నిల్వ చేస్తే వాటి సుగంధం మరియు రుచి ఎక్కువ కాలం నిలిచి ఉంటాయి. ఈ హ్యాక్ మీ వంటలకు రుచిని జోడిస్తూ సమయాన్ని ఆదా చేస్తుంది.

### కూరగాయలను వేగంగా ఉడికించడం

కూరగాయలను త్వరగా ఉడికించడానికి, వాటిని చిన్న ముక్కలుగా కట్ చేసి, వేడి నీటిలో కొద్దిగా ఉప్పు వేసి ఉడికించడం ఉత్తమం. ఈ పద్ధతి వంట సమయాన్ని గణనీయంగా తగ్గిస్తుంది మరియు కూరగాయల రుచిని కాపాడుతుంది.

### అరటిపండ్లను తాజాగా ఉంచే ట్రిక్

అరటిపండ్లు త్వరగా పాడవకుండా ఉండాలంటే, వాటి కాడలను ప్లాస్టిక్ ర్యాప్‌తో చుట్టడం ఒక సులభమైన ఉపాయం. ఈ హ్యాక్ అరటిపండ్లను ఎక్కువ రోజులు తాజాగా ఉంచడంలో సహాయపడుతుంది, తద్వారా ఆహార వృథాను తగ్గిస్తుంది.

### గుడ్డును సులభంగా ఒలిచే పద్ధతి

ఉడికించిన గుడ్డును ఒలిచేటప్పుడు పెంకు సులభంగా రావాలంటే, గుడ్డును ఉడికించిన వెంటనే చల్లని నీటిలో వేసి, నీటిలో కొద్దిగా బేకింగ్ సోడా కలపాలి. ఈ పద్ధతి గుడ్డు పెంకును సులభంగా తొలగించడంలో సహాయపడుతుంది, సమయాన్ని ఆదా చేస్తుంది.

# పరిగడపున చెంచా నెయ్యి చేసే అద్భుతం ఈ వ్యాధులన్నింటికి చెక్



నెయ్యి, భారతీయ వంటకాల్లో ఒక అద్భుతమైన పదార్థం, ఆరోగ్య ప్రయోజనాలతో కూడిన సూపర్‌ఫుడ్‌గా పిలువబడుతుంది. ఆయుర్వేదం ప్రకారం, ఉదయాన్నే ఖాళీ కడుపుతో నెయ్యి తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగవడం నుండి రోగనిరోధక శక్తి పెరగడం వరకు అనేక లాభాలు ఉన్నాయి. అయితే, ఈ అలవాటు అందరికీ సరిపడకపోవచ్చు. ఖాళీ కడుపుతో నెయ్యి తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను, ఎవరు దీనిని తీసుకోకూడదనే విషయాలను వివరిస్తుంది. ఈ సమాచారం ఆరోగ్యవంతమైన జీవనశైలి కోసం మీకు మార్గదర్శకంగా ఉపయోగపడుతుంది. ఖాళీ కడుపుతో నెయ్యి తీసుకోవడం జీర్ణవ్యవస్థను ఉత్తేజపరుస్తుంది. నెయ్యిలోని బ్యూటైరిక్ ఆమ్లం గట్ ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది జీర్ణ ఎంజైమ్‌ల స్రావాన్ని ప్రోత్సహిస్తుంది. ఇది ఆహారాన్ని సులభంగా జీర్ణం చేయడానికి సహాయపడుతుంది, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గిస్తుంది. ఉదయాన్నే ఒక చెంచా నెయ్యి తీసుకోవడం వల్ల రోజంతా జీర్ణక్రియ సాఫీగా జరుగుతుంది.

### రోగనిరోధక శక్తిని పెంచడం

నెయ్యిలో విటమిన్లు మరియు ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీర రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఖాళీ కడుపుతో నెయ్యి తీసుకోవడం వల్ల శరీరం ఇన్ఫెక్షన్లతో పోరాడే సామర్థ్యం పెరుగుతుంది. ఈ అలవాటు సీజనల్ జబ్బులను నివారించడంలో మరియు మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సహాయపడుతుంది.

### శరీర శక్తిని పెంపొందించడం

నెయ్యిలోని మీడియం-చైన్ ఫ్యాటీ ఆమ్లాలు త్వరగా శక్తిగా మారతాయి. ఉదయాన్నే నెయ్యి తీసుకోవడం వల్ల శరీరానికి స్థిరమైన శక్తి లభిస్తుంది, ఇది రోజంతా చురుకుదనాన్ని నిర్వహించడంలో సహాయపడుతుంది. ఇది మెదడు స్పష్టతను మెరుగుపరచడంతో పాటు, అలసటను తగ్గిస్తుంది.

### చర్మం, జుట్టు ఆరోగ్యం

నెయ్యిలోని యాంటీఆక్సిడెంట్లు మరియు ఆరోగ్యకరమైన కొవ్వులు చర్మాన్ని పోషిస్తాయి, డ్రైనెస్ మరియు వృద్ధాప్య సంకేతాలను తగ్గిస్తాయి. ఖాళీ కడుపుతో నెయ్యి తీసుకోవడం చర్మానికి సహజమైన గ్లోను అందిస్తుంది. అదే విధంగా, జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, జుట్టు రాలడాన్ని నివారించడంలో కూడా ఇది ఉపయోగపడుతుంది.

### ఎవరు నెయ్యి తీసుకోకూడదు?

ఖాళీ కడుపుతో నెయ్యి తీసుకోవడం అందరికీ సరిపడకపోవచ్చు. గుండె జబ్బులు, అధిక కొలెస్ట్రాల్, లేదా లాక్టోస్ ఇంటాలరెన్స్ ఉన్నవారు నెయ్యిని అతిగా తీసుకోవడం మానుకోవాలి. అలాగే, అధిక బరువు లేదా మధుమేహం ఉన్నవారు నెయ్యిని పరిమితంగా మాత్రమే తీసుకోవాలి. ఈ అలవాటును ప్రారంభించే ముందు వైద్యుల సలహా తీసుకోవడం ఉత్తమం

# ఏ విటమిన్ తక్కువైనా మీ జుట్టుకు తిప్పలు తప్పవు బలంగా, ఆరోగ్యంగా ఉండాలంటే ఇవి తీసుకోవాల్సిందే





జుట్టు ఆరోగ్యం కోసం కొన్ని ముఖ్యమైన విటమిన్స్ తప్పనిసరిగా తీసుకోవాలి. ఇవి శరీరానికి శక్తిని ఇచ్చే ప్రక్రియలతో పాటు జుట్టు కుదుళ్లను బలంగా ఉంచేందుకు కూడా సహాయపడతాయి. ఇప్పుడు వాటి గురించి తెలుసుకుందాం. పొడిబారిన జుట్టు సమస్యతో బాధపడేవారు జింక్ ఉపయోగాన్ని తప్పనిసరిగా గుర్తించాలి. జుట్టు మృదువుగా మారే ప్రక్రియలో జింక్ కీలక పాత్ర పోషిస్తుంది. శరీరంలో జింక్ స్థాయి తక్కువగా ఉంటే జుట్టు బలహీనంగా మారుతుంది. అందుకే జింక్ ఉండే ఆహారాలను నిత్యం తీసుకోవడం మంచిది. విటమిన్ సి లాగే విటమిన్ ఇ కూడా జుట్టుపై ప్రభావాన్ని చూపుతుంది. ఆక్సిడేటివ్ స్ట్రెస్ ను తగ్గించే శక్తి దీనిలో ఉంటుంది. ఇది జుట్టు కుదుళ్లను రక్షిస్తుంది. దెబ్బతిన్న కుదుళ్లు మళ్లీ బలంగా మారేలా చేస్తుంది. దీని వల్ల జుట్టు రాలడం తగ్గుతుంది. విటమిన్ డి సమృద్ధిగా ఉన్నప్పుడు జుట్టు ఎదుగుదల మెరుగవుతుంది. కొన్ని అధ్యయనాలు కూడా దీన్ని సమర్థించాయి. కొత్త కుదుళ్లు తలపై ఏర్పడేందుకు ఇది సహాయపడుతుంది. రోజూ కొంత సూర్యరశ్మిని తీసుకోవడం ద్వారా శరీరానికి విటమిన్ డి అందుతుంది. జుట్టు పలచబడటం, ఊడటం లాంటి సమస్యలకు విటమిన్ లోపాలే కారణమవుతాయి. అలాంటి లోపాలను సరిదిద్దేందుకు కొన్ని సప్లిమెంట్స్ అవసరం అవుతాయి. వీటిని డాక్టర్ల సూచన మేరకు తీసుకోవడం మంచిది. ఈ సప్లిమెంట్స్ ద్వారా శరీరంలో అవసరమైన విటమిన్స్ సమతుల్యంగా చేరతాయి. జుట్టుకు మేలు చేసే విటమిన్స్ లో విటమిన్ బి7 కూడా ముఖ్యమైనది. ఇది కుదుళ్ల బలాన్ని పెంచుతుంది. జుట్టు ఎదుగుదలలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. బయోటిన్ అనే రూపంలో ఈ విటమిన్ అందుబాటులో ఉంటుంది. ఈ విటమిన్ ఉన్న ఆహార పదార్థాలు తీసుకుంటే జుట్టు ఆరోగ్యంగా ఉంటుంది. శరీరంలో ఐరన్ అవసరమైనంతగా పనిచేయాలంటే విటమిన్ సి ఉండాలి. ఐరన్ శోషణకు ఇది తోడ్పడుతుంది. విటమిన్ సి లోపం వల్ల ఐరన్ సమర్థవంతంగా పని చేయకపోవచ్చు. జుట్టు ఎదుగుదలకు ఇది అవసరం. ఫలితంగా జుట్టు ఆరోగ్యం మెరుగవుతుంది. విటమిన్ సి జుట్టు కుదుళ్లను కాపాడుతుంది. బలహీనంగా ఉన్న కుదుళ్లను బలంగా మారుస్తుంది. జుట్టు పాడవకుండా చూసుకుంటుంది. జుట్టు బాగా పెరగాలంటే కుదుళ్లు బలంగా ఉండాలి. కాబట్టి విటమిన్ సి తీసుకోవడం చాలా అవసరం. ఈ విటమిన్లు సరైన మోతాదులో శరీరానికి చేరితే జుట్టు ఆరోగ్యం బాగుంటుంది. ఏ విటమిన్ తక్కువైనా జుట్టు సమస్యలు వస్తాయి. అందుకే డాక్టర్ సలహాతో సరైన ఆహారం తీసుకోవాలి. అప్పుడే జుట్టు బలంగా, పొడిబారకుండా, ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

# ఈ పండు ఒక్కటి తింటే చాలు జబ్బులన్నీ దూరం క్షణంలో శక్తి రోజంతా హుషారుగా

# ప్రతి రోజూ బ్రేక్‌ఫాస్ట్‌లో ఓట్స్ తింటే ఏమవుతుందో తెలుసా తప్పక తెలుసుకోండి



కాలంలో ఓట్స్ వాడకం బాగా పెరిగింది. చాలా మంది ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో ఓట్స్‌ని ఎక్కువగా తింటున్నారు. పైగా పోషకాహార నిపుణులు, వైద్యులు కూడా ఓట్స్ మంచివని చెబుతున్నారు. ఓట్స్‌లో ప్రొటీన్‌లు, కార్బోహైడ్రేట్‌లు, పొటాషియం, ఐరన్, విటమిన్ బీ6, మెగ్నీషియం, కాల్షియం వంటివి సమృద్ధిగా లభిస్తాయి. అందుకే ఓట్స్‌ని ఆరోగ్యకరమైన బ్రేక్‌ఫాస్ట్‌గా చాలా మంది ఫాలో అవుతున్నారు. అయితే, మంచివని ఓట్స్‌ని రోజూ తింటున్నారా..? అయితే ఈ విషయాలు తప్పక తెలుసుకోండి.. ఓట్స్ లో ఫాస్ఫరస్, మెగ్నీషియం, ఐరన్, జింక్, ఫోలేట్, విటమిన్ బి 1, విటమిన్ బి 5 వంటి ముఖ్యమైన విటమిన్లు ఉంటాయి. ఓట్స్‌లో ఉండే బీటా-గ్లూకాన్ అనే కరిగే ఫైబర్లు కొలెస్ట్రాల్ స్థాయిలను, ముఖ్యంగా కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయని అధ్యయనాలు చెబుతున్నాయి. దీంతోపాటు మంచి కొలెస్ట్రాల్ ను పెంచి గుండె జబ్బులను తగ్గించేందుకు కూడా కీలక పాత్ర పోషిస్తుంది. రోజు ఉదయం పూట ఓట్స్ తినడం వల్ల గుండె సమస్యలు రాకుండా ఉంటాయని వైద్య నిపుణులు అంటున్నారు. ఓట్స్‌లోని కరిగే ఫైబర్లు రక్తంలో గ్లూకోజ్ శోషణను నెమ్మదిస్తాయి. తద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరీకరించడంలో సహాయ పడతాయి. డయాబెటిస్ ఉన్నవారికి, డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఉన్నవారికి ఇది చాలా మంచిది. ఇది భోజనం తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా నిరోధిస్తుంది. కరిగే, కరగని ఫైబర్లు ఓట్స్‌లో ఉంటాయి. ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. ఓట్స్‌ను క్రమం తప్పకుండా తినడం వల్ల కేలరీలు తీసుకోవడం తగ్గుతుంది. తద్వారా

ఓట్స్‌లో ఉండే బీటా-గ్లూకాన్ అనే కరిగే ఫైబర్లు కొలెస్ట్రాల్ స్థాయిలను, ముఖ్యంగా కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయని అధ్యయనాలు చెబుతున్నాయి. దీంతోపాటు మంచి కొలెస్ట్రాల్ ను పెంచి గుండె జబ్బులను తగ్గించేందుకు కూడా కీలక పాత్ర పోషిస్తుంది. రోజు ఉదయం పూట ఓట్స్ తినడం వల్ల గుండె ఇటీవల బరువు నియంత్రణలో ఉంటుంది. రోజు ఉదయాన్నే అల్పాహారంలో భాగంగా ఓట్స్ తీసుకోవడం వల్ల సులువుగా బరువు తగ్గుతారని నిపుణులు చెబుతున్నారు. ఓట్స్‌లో సపోనిన్లు అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి చర్మ సమస్యలైన ఎక్జిమా, సోరియాసిస్ వంటి వాటిని దూరం చేస్తాయి

# హైదరాబాద్ రియల్ ఎస్టేట్

### ఈ ఒక్క ఏరియాలోనే ఇల్లు కావాలంటున్న కొనుగోలుదారులు

భాగ్యనగరంలో స్థిరాస్తి రంగం ఎప్పుడూ ఒక కొత్త మలుపు తీసుకుంటూనే ఉంటుంది. ఒకప్పుడు మాదాపూర్, గచ్చిబౌలి ప్రాంతాలు ఐటీ కంపెనీల రాకతో ఎలాగైతే ఊహించని రీతిలో అభివృద్ధి చెందాయో.. ఇప్పుడు సరిగ్గా అదే తరహా వృద్ధి ఉత్తర హైదరాబాద్‘ వైపు కనిపిస్తోంది. రియల్టీ నిపుణుల విశ్లేషణ ప్రకారం.. రాబోయే కొద్ది ఏళ్లలోనే ఈ ప్రాంతం గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ స్థాయికి చేరుకోనుంది.గతంలో ఐటీ రంగం కేవలం పశ్చిమ హైదరాబాద్‌కే పరిమితమై ఉండేది. అయితే, నగరం నలువైపులా ఐటీని విస్తరించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కండ్లకోయలో భారీ ఐటీ పార్క్‌ను ఏర్పాటు చేస్తోంది. సుమారు 6 లక్షల చదరపు అడుగుల బిల్టప్ ఏరియాతో నిర్మిస్తున్న ఈ పార్క్.. విస్తీర్ణంలో ప్రఖ్యాత సైబర్ టవర్స్ కంటే పెద్దదిగా ఉండబోతోంది. భవిష్యత్తులో ఇక్కడ దాదాపు 50 వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని అంచనా. ఈ ప్రాజెక్టు ప్రకటనతోనే ఈ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ ఒక్కసారిగా పుంజుకుంది.ఉత్తర హైదరాబాద్ అభివృద్ధికి రవాణా సౌకర్యాలు వెన్నెముకగా నిలుస్తున్నాయి:రహదారులు: హైదరాబాద్-నాగ్‌పూర్ జాతీయ రహదారి ఈ ప్రాంతం గుండా వెళుతుంది. రద్దీని తగ్గించేందుకు సుచిత్ర నుండి కొంపల్లి వరకు సుమారు 10 కి.మీ మేర మూడు ఎలివేటెడ్ కారిడార్లను నిర్మించాలని అధికారులు ప్రతిపాదించారు.రైల్వే & ఎంఎంటీఎస్: ముంబై, షిర్డీ వెళ్లే ప్రధాన రైలు మార్గంతో పాటు బొల్లారం, మేడ్చల్ వరకు ఎంఎంటీఎస్ సదుపాయం ఉండటం ఉద్యోగులకు వరం.ప్రాముఖ్యత: ఇక్కడ జీనోమ్ వ్యాలీ, నల్సార్ వంటి అంతర్జాతీయ విద్యా, వైద్య సంస్థలు ఇప్పటికే కొలువుదీరాయి. ఇతర హైవేలతో పోలిస్తే ఇక్కడ ట్రాఫిక్ తక్కువగా ఉండటం వల్ల 30 నిమిషాల్లోనే నగరం నడిబొడ్డుకు చేరుకోవచ్చు.హైదరాబాద్‌లో గుడ్డిగా ఇల్లు కొని మోసపోవద్దు.. అనుమతులపై తీవ్ర హెచ్చరికలు జారీ చేసిన హైడ్రా.. హైదరాబాద్‌లో గుడ్డిగా ఇల్లు కొని మోసపోవద్దు.. అనుమతులపై తీవ్ర హెచ్చరికలు జారీ చేసిన హైడ్రా..అందుబాటులో ధరలు మాదాపూర్, గచ్చిబౌలి ప్రాంతాలు ప్రస్తుతం ఖరీదైన పెట్టుబడి మార్కెట్లుగా మారాయి. సామాన్యులకు అక్కడ స్థలాలు కొనడం కష్టతరంగా మారింది. దీనికి భిన్నంగా ఉత్తర హైదరాబాద్‌లోని కొంపల్లి, మేడ్చల్ వైపు ధరలు అందుబాటులో ఉన్నాయి.అపార్ట్‌మెంట్లు: చదరపు అడుగుకు రూ.4,500 - రూ.5,000.గేటెడ్ కమ్యూనిటీ: చ.అ.కు రూ.5,500 - రూ.6,000.ఓపెన్ ప్లాట్లు: గజం ధర రూ.60,000 నుండి రూ.80,000 వరకు పలుకుతోంది.హాట్‌స్పాట్‌గా మారుతున్న ప్రాంతాలుప్రస్తుతం జీడిమెట్ల, దూలపల్లి, అల్వాల్, బొల్లారం, కొంపల్లి, కండ్లకోయ, శామీర్‌పేట మరియు మేడ్చల్ వంటి ప్రాంతాలు పెట్టుబడులకు కేంద్ర బిందువులుగా మారాయి. నిజామాబాద్, కామారెడ్డి వంటి



ఉత్తర తెలంగాణ జిల్లాలకు చెందిన వారు కూడా ఇక్కడ భూములను కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు ఇప్పటికే ఈ ప్రాంతంలో భారీ విల్లా ప్రాజెక్టులు, ఆకాశహర్మ్యాలను నిర్మించడానికి భూములను సేకరిస్తున్నాయి.ఏదేమైనా అభివృద్ధిని ముందుగానే ఊహించి పెట్టుబడి పెట్టే వారికి ఉత్తర హైదరాబాద్ ఒక బంగారు అవకాశంలా కనిపిస్తోంది. పశ్చిమ హైదరాబాద్‌తో పోలిస్తే ఇక్కడ తక్కువ ధరకే మెరుగైన జీవన ప్రమాణాలు కలిగిన ఇళ్లు లభించే అవకాశం ఉండటమే దీనికి ప్రధాన కారణంగా చెప్పవచ్చు.డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి.

# భారత ఫారెక్స్ రిజ్వర్వులను దెబ్బతీసిన ఇరాన్ యుద్ధం

### భారీగా తగ్గిన బంగారం నిల్వలు..

పశ్చిమాసియాలో ముఖ్యంగా ఇరాన్ కేంద్రంగా సాగుతున్న యుద్ధం ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలను అతలాకుతలం చేస్తోంది. ముడి చమురు, సహజ వాయువు దిగుమతులపై అత్యధికంగా ఆధారపడే భారతదేశంపై ఈ ప్రభావం మరింత తీవ్రంగా ఉంది. చమురు ధరల పెరుగుదల దేశీయంగా ద్రవ్యోల్బణాన్ని పెంచడమే కాకుండా.. భారత రూపాయి విలువపై, దేశ విదేశీ మారక నిల్వలపై ఊహించని ఒత్తిడిని తీసుకువచ్చింది.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం.. కేవలం ఒక్క నెల వ్యవధిలోనే భారతదేశ విదేశీ మారక నిల్వలు 728 బిలియన్ డాలర్ల నుండి 688 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. అంటే సుమారు 40 బిలియన్ డాలర్ల నిల్వలు హరించుకుపోయాయి. మార్చి 27, 2026తో ముగిసిన వారంలో దేశ మొత్తం నిల్వలు 10.288 బిలియన్ డాలర్లు తగ్గి 688.058 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. దీనికి ముందు వారంలో కూడా 11.413 బిలియన్ డాలర్ల తగ్గుదల నమోదు కావడం గమనార్హం. ఫిబ్రవరి 27, 2026 నాటికి 728.494 బిలియన్ డాలర్ల సర్వకాలిక గరిష్ఠ స్థాయిలో ఉన్న నిల్వలు.. యుద్ధం కారణంగా వరుసగా రెండు వారాల పాటు భారీ క్షీణతను చూశాయి.నిల్వల తగ్గుదలకు ప్రధాన కారణాలను చూసినట్లయితే.. భారత విదేశీ మారక నిల్వల్లోని వివిధ విభాగాలు




ఈ కాలంలో ఒత్తిడికి లోనయ్యాయి. రిజర్వులలో అతిపెద్ద భాగమైన ఎఫ్.సి.ఏ 6.622 బిలియన్ డాలర్లు తగ్గి 551.072 బిలియన్ డాలర్లకు పడిపోయింది. అంతర్జాతీయ మార్కెట్లో ధరల హెచ్చుతగ్గుల వల్ల బంగారు నిల్వల విలువ కూడా వారం వ్యవధిలో 3.666 బిలియన్ డాలర్లు తగ్గి 113.521 బిలియన్ డాలర్లకు చేరింది. భారత కరెన్సీలో వీటి విలువ సుమారు ₹1.75 లక్షల కోట్లుగా ఉంది.ఇరాన్ యుద్ధంతో స్టాక్ మార్కెట్ కుదేల్.. ఆస్తులు కాపాడుకోవడానికి పెట్టుబడిదారులకు కీలక సూచనలు ఇవిగో..ఇరాన్ యుద్ధంతో స్టాక్ మార్కెట్ కుదేల్.. ఆస్తులు కాపాడుకోవడానికి పెట్టుబడిదారులకు కీలక సూచనలు ఇవిగో..యుద్ధం కారణంగా ముడి చమురు ధరలు పెరగడంతో డాలర్‌కు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. ఇది రూపాయి విలువను పాతాళానికి నెట్టే ప్రమాదం ఉండటంతో, రిజర్వ్ బ్యాంక్ రంగంలోకి దిగింది. రూపాయి పతనాన్ని అడ్డుకోవడానికి ఆర్‌బిఐ తన వద్ద ఉన్న డాలర్లను బహిరంగ మార్కెట్లో విక్రయించింది. ఈ వ్యూహాత్మక జోక్యం వల్లే తగ్గినప్పటికీ, రూపాయి విలువ స్థిరంగా ఉండగలిగింది. ఆర్‌బిఐ తీసుకున్న సత్వర చర్యల వల్ల రూపాయి రికార్డు స్థాయి నుండి తిరిగి కోలుకోవడం విశేషం.భారతదేశం తన చమురు అవసరాల్లో 85 శాతం దిగుమతుల నుంచే పొందుతుంది. యుద్ధం వల్ల సరఫరాలో అంతరాయం ఏర్పడితే, దిగుమతి బిల్లు పెరిగి కరెంట్ అకౌంట్ లోటు హెచ్చయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం మన వద్ద ఉన్న రూ. 65 లక్షల కోట్ల విలువైన విదేశీ మారక నిల్వలు దేశానికి ఒక రక్షణ కవచంలా పనిచేస్తున్నప్పటికీ, యుద్ధం సుదీర్ఘకాలం కొనసాగితే ఈ నిల్వలు మరింత తగ్గే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.క్లుప్తంగా చెప్పాలంటే ఇరాన్ యుద్ధం కారణంగా ఏర్పడిన భౌగోళిక రాజకీయ అనిశ్చితి భారత ఆర్థిక పటిష్టతను పరీక్షిస్తోంది. ఆర్‌బిఐ తన వద్ద ఉన్న వనరులను సమర్థవంతంగా ఉపయోగిస్తూ రూపాయిని కాపాడుతున్నప్పటికీ, అంతర్జాతీయ పరిస్థితులు చక్కబడితేనే దేశ ఆర్థిక స్థితిగతులు తిరిగి గాడిలో పడే అవకాశం ఉంది.

# బెంగళూరులో తీవ్రమైన ఎల్‌పీజీ సంక్షోభం

### సగం గ్యాస్ స్టేషన్లు మూత..ఆటో డ్రైవర్లు విలవిల

బెంగళూరు నగరంలో ఆటో ఎల్‌పీజీ సంక్షోభం అత్యంత తీవ్ర స్థాయికి చేరుకుంది. నగరంలోని మొత్తం గ్యాస్ స్టేషన్లలో దాదాపు సగం మూతపడటంతో ఆటో డ్రైవర్ల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న ఈ కొరత శుక్రవారం (ఏప్రిల్ 3, 2026) నాటికి మరింత ముదిరింది. నగరంలోని గ్యాస్ పంపుల వద్ద కిలోమీటర్ల కొద్దీ బారులు తీరిన ఆటో రిక్షాలు ఇప్పుడు సర్వసాధారణ దృశ్యంగా మారాయి.బెంగళూరులోని ప్రైవేట్ గ్యాస్ ఏజెన్సీల పరిస్థితి అయితే మరీ దారుణంగా ఉంది. ‘టోటల్ గ్యాస్‘ తన అన్ని అవుట్‌లెట్‌లను పూర్తిగా మూసివేసింది. ఇక ‘సూర్య గ్యాస్‘, ‘సూపర్ గ్యాస్‘ వంటి స్టేషన్లలో స్టాక్ మధ్యాహ్నం లోపే అయిపోతోంది. ప్రభుత్వ రంగ సంస్థలైన హిందుస్థాన్ పెట్రోలియం , భారత్ పెట్రోలియం కేంద్రాల వద్ద కూడా గ్యాస్ కోసం ఆటోలు 3 కిలోమీటర్ల మేర క్యూలో నిలబడుతున్నాయి. అయినప్పటికీ, గంటల తరబడి వేచి చూసిన డ్రైవర్లకు నిరాశే ఎదురవుతోంది. స్టాక్ లేదంటూ సిబ్బంది వారిని వెనక్కి పంపుతున్నారు.ఒక ప్రైవేట్ గ్యాస్ స్టేషన్ మేనేజర్ తెలిపిన వివరాల ప్రకారం.. గత మూడు రోజులుగా వారికి అసలు స్టాక్ అందలేదు. సాధారణంగా రోజుకు నాలుగు టన్నుల గ్యాస్ వచ్చే చోట, గత వారం అది రెండు టన్నులకు పడిపోయి, ఇప్పుడు సున్నాకు చేరింది. గ్యాస్ ధరలు కూడా గతంలో లీటరుకు రూ. 58 ఉండగా.. ఇప్పుడు అవి విపరీతంగా పెరగడం పెట్టుబడిదారులపై అదనపు భారాన్ని మోపుతోంది.భారీగా పెరిగిన ఎల్‌పీజీ సిలిండర్ ధరలు..లబోదిబోమంటున్న వ్యాపారులు..ఎంత పెరిగిందంటే..భారీగా పెరిగిన ఎల్‌పీజీ సిలిండర్ ధరలు..లబోదిబోమంటున్న వ్యాపారులు..ఎంత పెరిగిందంటే..ఈ సంక్షోభం ఆటో డ్రైవర్ల జీవనోపాధిని దెబ్బతీస్తోంది. గ్యాస్ దొరుకుతుందనే ఆశతో తెల్లవారుజామున 5 గంటల నుంచే క్యూలో నిలబడుతున్నామని, కానీ మధ్యాహ్నం వరకు వేచి చూసినా ఫలితం ఉండటం లేదని వారు వాపోతున్నారు. కృష్ణస్వామి అనే డ్రైవర్ మాట్లాడుతూ.. రెండు రోజుల క్రితం నింపుకున్న గ్యాస్‌తోనే నడుపుతున్నానని, ఇప్పుడు అది అయిపోవచ్చినందున ప్రయాణికులను తీసుకెళ్లడానికి భయం వేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మరో డ్రైవర్ శరవణ మాట్లాడుతూ.. గంటల తరబడి వేచి ఉంటే కేవలం 5 లీటర్లు మాత్రమే




ఇస్తున్నారని, అది కేవలం 40-50 కిలోమీటర్లకే వస్తుందని చెప్పారు.మధ్యప్రాచ్యంలో నెలకొన్న ఉద్రిక్తతల వల్ల అంతర్జాతీయంగా ఎల్‌పీజీ సరఫరా గొలుసు దెబ్బతినడమే ఈ సంక్షోభానికి ప్రధాన కారణమని తెలుస్తోంది. ప్రైవేట్ గ్యాస్ కంపెనీలు ఎక్కువగా దిగుమతులపై ఆధారపడటం వల్ల వాటిపై ప్రభావం ఎక్కువగా ఉంది. ఈ కొరత వల్ల బెంగళూరు రోడ్లపై ఆటోల సంఖ్య తగ్గిపోయింది, దీనివల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చాలా మంది ప్రయాణికులు ఎలక్ట్రిక్ ఆటోలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే, దీవఅస్త్రుశ్రీబతీబ లో అప్పులు చేసి ఆటోలు కొనుక్కున్న డ్రైవర్లు ఈఎంఐలు , ఇంటి అద్దెలు చెల్లించలేక తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయే ప్రమాదం ఉంది. ప్రభుత్వం తక్షణమే స్పందించి గ్యాస్ సరఫరాను పునరుద్ధరించాలని డ్రైవర్ల సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# జీతం పెరిగినా చేతికి వచ్చే డబ్బు తగ్గుతుందా




కొత్త టాక్స్ రూల్స్‌లో అసలు ట్విస్ట్ ఇదే!

సాధారణంగా ఉద్యోగంలో జీతం పెరిగితే ఎవరైనా సంతోషిస్తారు. కానీ మన దేశంలోని కొత్త ఆదాయపు పన్ను విధానం ప్రకారం, కొన్నిసార్లు స్వల్పంగా పెరిగిన జీతం మీ జేబుకు చిల్లు పెట్టవచ్చు. అంటే, మీకు పెరిగిన జీతం కంటే మీరు కట్టే పన్ను ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. వినడానికి ఆశ్చర్యంగా ఉన్నా ఇది నిజం. దీనినే ట్యాక్స్ పరిభాషలో ‘మార్జినల్ రిలీఫ్‘ సమస్య అంటారు. అసలు ఈ నిబంధన ఏమిటి? పెరిగిన జీతం వల్ల పన్ను భారం పెరగకుండా ఎలా జాగ్రత్త పడాలో ఇప్పుడు చూద్దాం.రెండు వేర్వేరు సందర్భాలు - షాకింగ్ నిజాలుఒక చిన్న ఉదాహరణతో దీనిని అర్థం చేసుకుందాం. కొత్త ట్యాక్స్ విధానంలో రూ.12 లక్షల వరకు ఆదాయం ఉన్నవారికి రిబేట్ లభిస్తుంది.సందర్భం 1: ఒక వ్యక్తి వార్షిక ఆదాయం రూ.13.40 లక్షలు అనుకుందాం. స్టాండర్డ్ డిడక్షన్ రూ.75,000 పోగా, పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయం రూ.12.65 లక్షలు అవుతుంది. దీనిపై లెక్కల ప్రకారం రూ.69,750 పన్ను పడుతుంది. కానీ ఆదాయం రూ.12 లక్షల కంటే కేవలం రూ.65,000 మాత్రమే ఎక్కువగా ఉంది కాబట్టి, ప్రభుత్వం ‘మార్జినల్ రిలీఫ్‘ ఇచ్చి పన్నును రూ.65,000 కి తగ్గిస్తుంది.సందర్భం 2: ఇప్పుడు అదే వ్యక్తి జీతం రూ.13.50 లక్షలకు పెరిగింది అనుకుందాం (కేవలం రూ.10,000 పెంపు). ఇప్పుడు ట్యాక్సబుల్ ఇన్కమ్ రూ.12.75 లక్షలు అవుతుంది. దీనిపై పన్ను రూ.71,250 పడుతుంది. ఇక్కడ మార్జినల్ రిలీఫ్ వర్తించదు.అంటే.. కేవలం రూ.10,000 జీతం పెరగడం వల్ల, ఆ వ్యక్తి అదనంగా రూ.6,250 పన్ను కట్టాల్సి వస్తోంది. అంటే పెరిగిన జీతంలో 60 శాతం పైగా పన్ను రూపంలోనే పోతుందన్నమాట!మార్జినల్ రిలీఫ్ ఎందుకు ఇస్తారుఒక వ్యక్తి ఆదాయం రూ.12,00,000 ఉంటే పన్ను సున్నా. అదే రూ.12,01,000 ఉంటే వేలల్లో పన్ను కట్టాల్సి వస్తే అది అన్యాయం అవుతుంది. అందుకే, పెరిగిన ఆదాయం కంటే పన్ను ఎక్కువగా ఉండకూడదని ప్రభుత్వం ఈ ఉపశమనాన్ని ఇస్తుంది. అయితే, ఇది ఒక నిర్దిష్ట పరిమితి వరకు మాత్రమే పనిచేస్తుంది. ఆ పరిమితి దాటిన వెంటనే పూర్తి పన్ను భారం పడుతుంది.పన్ను భారం తగ్గించుకోవడానికి చిట్కాలుకొత్త లో ఉన్నవారు కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఈ అదనపు భారం నుంచి తప్పించుకోవచ్చు..స్టాండర్డ్ డిడక్షన్ వాడకం: రూ.75,000 స్టాండర్డ్ డిడక్షన్‌ను సరిగ్గా ఉపయోగించుకుని మీ ట్యాక్సబుల్ ఆదాయాన్ని తగ్గించుకోండి.బోనస్ ప్లానింగ్: ఒకవేళ మీ ఆదాయం ట్యాక్స్ కి దగ్గరగా ఉంటే, బోనస్‌లు లేదా ఇతర వేరియబుల్ పేమెంట్లను తదుపరి ఆర్థిక సంవత్సరానికి వాయిదా వేయడం గురించి ఆలోచించండి.పాత వర్సెస్ కొత్త విధానం: మీ పెట్టుబడులు, మినహాయింపులను బట్టి పాత పన్ను విధానం మేలో లేక కొత్తదో ముందే లెక్కించుకోండి.స్మార్ట్ ఇన్వెస్ట్‌మెంట్స్: ఆదాయం పెరిగినప్పుడు వచ్చే పన్ను చిక్కులను నివారించడానికి ట్యాక్స్ సేవింగ్ ఆప్షన్లను సరిగ్గా ఎంచుకోండి.జీతం పెరగడం ఎప్పుడూ శుభపరిణామమే, కానీ ఇలాంటి పన్ను మెలికలు తెలియనప్పుడు అది మనకు తెలియకుండానే ఆర్థిక నష్టాన్ని కలిగిస్తుంది. కాబట్టి, ట్యాక్స్ ప్లానింగ్ విషయంలో నిపుణుల సలహా తీసుకోవడం ఎప్పుడూ ఉత్తమం.

# జాబ్ పోయినా నాకు టెన్షన్ లేదు! ఎందుకంటే

### బెంగళూరు టెక్కీ వైరల్ పోస్ట్!



సాధారణంగా ఎవరికైనా ఉద్యోగం పోయిందంటే గుండెల్లో రైళ్లు పరిగెడతాయి. కానీ, బెంగళూరుకు చెందిన ఒక ఐటీ ప్రొఫెషనల్ మాత్రం, “నా ఉద్యోగం పోయింది, నేను చాలా సంతోషంగా ఉన్నాను“ అంటూ సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ముఖ్యంగా బెంగళూరు వంటి నగరాల్లో ఇల్లు కొనాలా? లేక అద్దెకు ఉండాలా? అనే సందిగ్ధంలో ఉన్నవారికి ఈయన అనుభవం ఒక పెద్ద కనువిప్పుగా మారింది. ఇంతకీ అసలేం జరిగిందంటే..ఈఎంఐ కంటే ఫ్లెక్సిబిలిటీ ముఖ్యం!ఆ టెక్కీ తన రెడ్డిట్ పోస్ట్ లో ఏం చెప్పాడంటే.. “గత ఏడాది నేను బెంగళూరులో ఒక 3 ఇల్లు కొనాలని వెతికాను. నా నెట్ వర్త్ చూసుకుంటే రూ. 2 కోట్ల విలువైన ఇంటిని సులభంగా కొనగలను. కానీ, నేను అప్పుడు మైగ్రేషన్ టీమ్ లో పని చేస్తున్నాను. రాబోయే 2 - 3 ఏళ్లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వల్ల ఐటీ రంగంలో ఎలాంటి మార్పులు వస్తాయో నాకు ముందే తెలుసు. అందుకే ఆఫీస్ నుంచి గంట దూరం ప్రయాణం చేస్తూ భారీ ఈఎంఐలు కట్టడం కంటే, ఆఫీస్ దగ్గర్లోనే అద్దెకు ఉండాలని నిర్ణయించుకున్నాను. సరిగ్గా గత వారం నా ఉద్యోగం ఊడింది. ఇప్పుడు నా తలపై ఈఎంఐ ల భారం లేదు కాబట్టి, ప్రశాంతంగా నా తర్వాతి కెరీర్ గురించి ఆలోచించుకోగలుగుతున్నాను“ అని చెప్పుకొచ్చాడు.బెంగళూరు రియల్ ఎస్టేట్ బుడగ పేలుతుందాఈ పోస్ట్ పై నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. బెంగళూరులో 70-80 శాతం ఇళ్ల కొనుగోలుదారులు ఐటీ ఉద్యోగులే. సర్వీస్ బేస్డ్ కంపెనీల్లో ఉద్యోగ భద్రత తగ్గుతున్న ఈ తరుణంలో, భారీ అప్పులు చేసి ఇళ్లు కొనడం ఆత్మహత్యాసదృశ్యమని చాలామంది అభిప్రాయపడుతున్నారు. ఒక యూజర్ అయితే, “గ్లోబల్ యుద్ధాలు, ప్రభావం, మార్కెట్ లో పెరుగుతున్న ఇళ్ల సరఫరా చూస్తుంటే.. ఇప్పుడు కొనడం కంటే మరో రెండేళ్లు వేచి చూడటమే మంచిది“ అని కామెంట్ చేశారు. మరికొందరు బిల్డర్లు కావాలనే ‘స్టాక్ అయిపోయింది‘ అని అబద్ధాలు చెబుతూ ధరలను పెంచుతున్నారని ఆరోపించారు.నిపుణులు ఏమంటున్నారుఆర్థిక నిపుణుల అభిప్రాయం ప్రకారం.. నగరాల్లో ఇల్లు కొనేవారు తమ ఆదాయంలో అధిక భాగం ఈఎంఐలకే కేటాయించడం వల్ల ఆర్థికంగా బలహీనపడుతున్నారు. ఉద్యోగం పోవడం లేదా అనారోగ్యం వంటి అనుకోని పరిస్థితులు ఎదురైనప్పుడు, భారీ అప్పులు ఉన్న కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడతాయని హెచ్చరిస్తున్నారు. బెంగళూరు లోని మౌలిక సదుపాయాలు, నీటి సమస్యలు చూస్తుంటే, కోట్లాది రూపాయలు పెట్టి ఇల్లు కొనడం ఎంతవరకు సమంజసం అనే ప్రశ్నలు కూడా తలెత్తుతున్నాయి.మొత్తానికి ఆ టెక్కీ చెప్పినట్లుగా.. భవిష్యత్తు అస్పష్టంగా ఉన్నప్పుడు భారీ ఆర్థిక బాధ్యతలు నెత్తిన వేసుకోకుండా, ప్రశాంతంగా ఉండటమే ‘పీస్ ఆఫ్ మైండ్‘ అనిపిస్తోంది. ఈఎంఐ ల ఉచ్చులో పడకుండా ఉండటమే నేటి కాలంలో అసలైన సక్సెస్ అని ఐటీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# ఫ్లైట్ టికెట్స్ బుక్ చేస్తున్నారా

### సీట్ సెలెక్షన్ రూల్‌పై కేంద్రం సరికొత్త నిర్ణయం!





విమాన ప్రయాణం చేసే వారికి కేంద్ర ప్రభుత్వం ఒక చేదు వార్త వినిపించింది. కేవలం మూడు వారాల క్రితం ప్రయాణికుల ప్రయోజనాల కోసం తీసుకొచ్చిన ఒక కీలక నిబంధనను ఇప్పుడు ప్రభుత్వం అకస్మాత్తుగా రద్దు చేసింది. విమానాల్లో కనీసం 60 శాతం సీట్లను ఎటువంటి అదనపు ఛార్జీలు లేకుండా ప్రయాణికులకు కేటాయించాలని గత నెలలో పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు ఆ నిర్ణయాన్ని తక్షణమే నిలిపివేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.అసలు ఆ రూల్ ఏమిటి సాధారణంగా మనం ఫ్లైట్ టికెట్స్ బుక్ చేసుకున్నప్పుడు, వెబ్ చెక్-ఇన్ సమయంలో నచ్చిన సీటును ఎంచుకోవాలంటే విమానయాన సంస్థలు అదనపు బాదుడు మొదలుపెడతాయి. కిటికీ పక్కన సీటు కావాలన్నా లేదా ముందు వరుసలో కూర్చోవాలన్నా భారీగా వసూలు చేస్తాయి. ప్రస్తుతం కేవలం 5 నుంచి 15 శాతం సీట్లు మాత్రమే ఉచితంగా అందుబాటులో ఉంటున్నాయి. దీనిని అరికట్టడానికి, ప్రతి విమానంలో 60 శాతం సీట్లను ఉచితంగా కేటాయించాలని మార్చి 17న ప్రభుత్వం ఆదేశించింది. దీనివల్ల సామాన్య ప్రయాణికులకు ఆర్థిక భారం తగ్గుతుందని అందరూ భావించారు.వెనక్కి తగ్గడానికి కారణాలేంటిఈ నిబంధనను విమానయాన సంస్థలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఇండిగో, ఎయిర్ ఇండియా, స్పైస్‌జెట్ వంటి సంస్థలు ఉన్న ‘ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎయిర్లైన్స్‘ , ఆకాశ ఎయిర్ ప్రభుత్వానికి లేఖలు రాశాయి. సీట్ సెలెక్షన్ ఫీజును రద్దు చేస్తే, ఆ నష్టాన్ని పూడ్చుకోవడానికి బేస్ ఫ్లైట్ టికెట్ ధరలను పెంచాల్సి వస్తుందని వారు వాదించారు. విమాన ఇంధన ధరలు పెరగడం, అంతర్జాతీయ ఉద్రిక్తతల వల్ల విమాన రంగం ఇప్పటికే ఇబ్బందుల్లో ఉందని, ఇలాంటి నిర్ణయాలు మరింత భారం వేస్తాయని వారు వివరించారు. ఈ విజ్ఞప్తులను పరిశీలించిన ప్రభుత్వం, ప్రస్తుతానికి ఈ ఉత్తర్వులను పక్కన పెడుతున్నట్లు స్పష్టం చేసింది.ప్రయాణికులకు ఊరటనిచ్చే అంశాలుఅయితే, 60 శాతం ఉచిత సీట్ల నిబంధనను రద్దు చేసినప్పటికీ, మార్చి 17 నాటి సర్క్యులర్‌లోని ఇతర అంశాలను మాత్రం ప్రభుత్వం కొనసాగిస్తోంది.కలిసి ప్రయాణించే వారికి ప్రాధాన్యత: ఒకే టికెట్ పై బుక్ చేసుకున్న కుటుంబ సభ్యులు లేదా స్నేహితులకు వీలైనంత వరకు పక్కపక్క సీట్లు కేటాయించాలని ఆదేశించింది.పారదర్శకత: క్రీడా సామాగ్రి, సంగీత పరికరాలు , పెంపుడు జంతువులను తీసుకెళ్లే విషయంలో స్పష్టమైన పాలసీలు ఉండాలని స్పష్టం చేసింది.ఛార్జీల వెల్లడి: సీట్ల కోసం వసూలు చేసే అదనపు ఛార్జీల వివరాలను బుకింగ్ సమయంలోనే స్పష్టంగా చూపాలని డిజిసిఏ ను కోరింది.మొత్తానికి విమాన ప్రయాణం చౌకగా మారుతుందని ఆశించిన సామాన్యులకు ఈ నిర్ణయం నిరాశ కలిగించే విషయమే. అయితే విమాన సంస్థల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ మధ్యేమార్గాన్ని ఎంచుకున్నట్లు కనిపిస్తోంది.


వార్త వేకువ

మంగళవారం 16 - 06 - 2026



# అందం అభినయం ఉన్న అవకాశాలు మాత్రం లేవు..

అందం, అభినయం ఉండి అవకాశాల కోసం ఎదురుచూస్తున్న భామల్లో రెజీనా కాసాండ్రా ఒకరు. తమిళ, తెలుగు, కన్నడ భాషల్లో నటించిన ఈ అమ్మడు ఇప్పటికీ సొరైనా అవకాశం కోసం ఎదురుచూస్తుంది. తెలుగులో నటించిన శివ మనసులో శృతి సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ ముద్దుగుమ్మ. అందం, అభినయం ఉండి అవకాశాల కోసం ఎదురుచూస్తున్న భామల్లో రెజీనా కాసాండ్రా ఒకరు. తమిళ, తెలుగు, కన్నడ భాషల్లో నటించిన ఈ అమ్మడు ఇప్పటికీ సొరైనా అవకాశం కోసం ఎదురుచూస్తుంది. తెలుగులో నటించిన శివ మనసులో శృతి సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ ముద్దుగుమ్మ. ఈ సినిమాలో తన నటనతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది జీనా కాసాండ్రా. శివ మనసులో శృతి సినిమా తర్వాత రొటీన్ లవ్ స్టోరీ , కొత్త జంట సినిమాల్లో నటించిన పాత్రల ద్వారా గుర్తింపు పొందింది. తెలుగులో చివరిగా ఉత్సవం అనే సినిమాలో నటించింది ఆ తర్వాత పెద్దగా ఎక్కడా కనిపించలేదు. రెజీనా కసాండ్రా.. ఈ అమ్మడి గురించి ప్రత్యేకంగాపరిచయం చేయాల్సిన అవసరం లేదు. ఈ అందాల భామ తన గ్లామర్ తో పాటు నటన పరంగానూ మెప్పిస్తుంది. తాజాగా రెజీనా కసాండ్రా ముస్లిం కుటుంబంలో పుట్టి క్రైస్తవ మతాన్ని స్వీకరించడానికి గల కారణాన్ని వెల్లడించింది. నటి రెజీనా కసాండ్రా 1990 డిసెంబర్ 13న చెన్నైలో జన్మించింది. 9 సంవత్సరాల వయస్సులో, ఆమె పిల్లల టీవీ ఛానెల్ లో యాంకర్‌గా తన కెరీర్ ప్రారంభించింది. ఆమె ముద్దుముద్దు మాటలు అభిమానుల దృష్టిని ఆకర్షించాయి. తెలుగుతోపాటు తమిళ్ తోపాటు కన్నడ భాషలోనూ సినిమాలు చేసింది. అలాగే బాలీవుడ్ లోనూ నటించింది ఈ బ్యూటీ. హీరోయిన్ గానే కాదు స్పెషల్ సాంగ్స్ లోనూ మెప్పించింది. మెగాస్టార్ చిరంజీవి నటించిన ఆచార్య సినిమాలో స్పెషల్ సాంగ్ లో కనిపించింది. కాగా రెజీనా సినిమాల్లోకి రాక ముందు చిన్న వయసులోనే ఓ పిల్లల టీవీ ఛానల్ లో యాంకర్ గా చేసింది. 14 సంవత్సరాల వయస్సులో రెజీనా కసాండ్రా ప్రసన్న, లైలా జంటగా నటించిన తమిళ చిత్రం 'కంద నాన్ మూ'లో లైలా చెల్లెలుగా నటించింది. ఆతర్వాత హీరోయిన్ గా మెప్పించింది. ప్రస్తుతం హిందీలో జెట్ అనే సినిమా చేస్తుంది రెజీనా. వరుసగా సినిమాలు చేసినప్పటికీ ఈబ్యూటీకి అంతగా సక్సెస్ అందుకోలేకపోయింది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ అభిమానులను ఆకట్టుకుంటుంది.




# బలమైన సందేశంతో 'అభయ'.. 4 భాషల్లో రిలీజ్!

యోగిత భోసాలె ప్రధాన పాత్రలో రూపొందుతోన్న మహిళా సాధికారిక చిత్రం 'అభయ'. ఎన్ఎస్ఇ లిస్టింగ్ మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ గ్రాడియెంటే ఇన్ఫోటైన్‌మెంట్ లిమిటెడ్‌కు చెందిన ప్రముఖ నిర్మాత డా. విమల్ రాజ్ మాథుర్, ఆర్.డి.జి ప్రొడక్షన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన శ్రీ రూపేష్ డి. గోహిల్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ప్రముఖ దర్శకుడు యూసఫ్ ముజామ్మిల్ సుర్తి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా తెలుగు, హిందీ, మరాఠీ, తమిళ భాషల్లో రూపొందుతోంది. ఈ సినిమా టైటిల్ పోస్టర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. పోస్టర్ చూస్తుంటే మహిళా సాధికారితపై రూపొందుతోన్న పవర్‌ఫుల్ ప్రాజెక్ట్ ఇదని అర్థమవుతోంది. ఈ సందర్భంగా గ్రాండియెంటె ఇన్ఫోటైన్‌మెంట్ లిమిటెడ్ అధినేత, నిర్మాత డా.విమల్ రాజ్ మాథుర్ మాట్లాడుతూ "'అభయ' కేవలం సినిమా మాత్రమే కాదు..సమాజానికి బలమైన సందేశం. ఈ మూవీ ద్వారా తరతరాలుగా ఎందరికో ప్రేరణగా నిలుస్తోన్న మహిళల శక్తి, పట్టుదలను సెలబ్రేట్ చేసుకోబోతున్నాం. సినిమా నాలుగు భాషల్లో రిలీజ్ కానుంది. ఈ రోజు పోస్టర్‌ను విడుదల చేయటం ఆనందంగా ఉంది. సినిమాకు సంబంధించిన వివరాలను త్వరలోనే తెలియజేస్తాం" అన్నారు. ప్రొడక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత, నిర్మాత శ్రీ రూపేష్ డి. గోహిల్ మాట్లాడుతూ "'అభయ' టైటిల్ పోస్టర్‌ను విడుదల చేయటం ఆనందంగా ఉంది. ఈ మూవీ ఒక అర్థవంతమైన సందేశాన్ని అందించడమే కాకుండా, బలమైన కథనం, అద్భుతమైన నటీనటులతో రూపొందింది. ఈ ప్రేరణాత్మక సినిమాటిక్ అనుభవాన్ని త్వరలోనే దేశవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రావటానికి సన్నాహాలు చేస్తున్నాం" అన్నారు. ఈ చిత్రంలో యోగిత భోసాలె ప్రధాన పాత్రలో నటిస్తోన్న ఈ సినిమాలో ఇంకా మోహన్ జోషి, గణేష్ యాదవ్, కమలేష్ సావంత్, అనికేత్ కేల్కర్, రోహిత్ కోకటి, ఉమేష్ బోల్కె, డా.సంజీవ్ కుమార్ పాటిల్, హర్ష్ నికమ్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



# ప్రభాస్‌తో బాలీవుడ్ స్టార్ డైరెక్టర్ భారీ ప్లాన్ .. ఫ్యాన్స్‌లో అంచనాలు పెంచుతున్న క్రేజీ కాంబో!

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత బిజీ హీరోగా కొనసాగుతున్నారు. 'బాహుబలి'తో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన రెబల్ స్టార్, 'సలార్', 'కల్కి 2898 ఎ.డి' వంటి భారీ చిత్రాలతో తన మార్కెట్‌ను మరింత విస్తరించారు. ఇలాంటి సమయంలో ప్రభాస్‌కు సంబంధించిన ఓ కొత్త వార్త ఫిలింనగర్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. బాలీవుడ్‌లో వరుస విజయాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న దర్శకుడు ఆదిత్య ధర్, ప్రభాస్‌తో ఓ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ తెరకెక్కించేందుకు ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి ప్రాథమిక స్థాయి చర్చలు కూడా జరిగినట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. అధికారిక ప్రకటన ఇంకా వెలువడకపోయినా, ఈ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. భారీ యాక్షన్, దేశభక్తి నేపథ్య కథలు, ఎమోషనల్ డ్రామాలను అద్భుతంగా తెరకెక్కించడంలో ఆదిత్య ధర్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఆయన దర్శకత్వంలో రూపొందిన చిత్రాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. మరోవైపు ప్రభాస్ స్క్రీన్ ప్రెజెన్స్, భారీ యాక్షన్ సీక్వెన్స్‌లు, పాన్ ఇండియా ఇమేజ్‌కు ప్రత్యేక ఫ్యాన్ బేస్ ఉంది. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో సినిమా వస్తే అది కేవలం ఇండియాలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కూడా భారీ అంచనాలు సృష్టించే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా ప్రభాస్‌ను ఒక కొత్త యాక్షన్ అవతార్‌లో ఆదిత్య ధర్ చూపిస్తే బాక్సాఫీస్ వద్ద కొత్త రికార్డులు నమోదయ్యే అవకాశముందని చర్చ జరుగుతోంది. అయితే ఈ క్రేజీ కాంబో వెంటనే పట్టాలెక్కే అవకాశాలు కనిపించడం లేదు. ప్రస్తుతం ప్రభాస్ చేతిలో ఇప్పటికే పలు భారీ ప్రాజెక్టులు ఉన్నాయి. దర్శకుడు హను రాఘవపూడి తెరకెక్కిస్తున్న 'ఫౌజీ' చిత్రంలో ప్రభాస్ నటిస్తున్నారు. పీరియాడిక్ యాక్షన్-లవ్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమాలో ఇమాన్వి ఇస్మాయిల్ హీరోయిన్‌గా కనిపించనున్నారు.అలాగే దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించనున్న 'స్పిరిట్' కూడా ప్రభాస్ కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్టులలో ఒకటిగా భావిస్తున్నారు. మరోవైపు 'కల్కి 2898 ఎ.డి' సీక్వెల్, 'సలార్ 2' చిత్రాలు కూడా నిర్మాణ దశలో ఉన్నాయి. దీంతో ప్రభాస్ షెడ్యూల్ వచ్చే రెండేళ్ల వరకు పూర్తిగా బిజీగా ఉండే అవకాశం ఉందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి.

# అవకాశాలు ఫుల్లు హిట్లు మాత్రం నిల్లు.. సాలిడ్ సక్సెస్ కోసం ఎదురుచూస్తున్న శ్రీలీల

అందాల భామ శ్రీలీల.. తెలుగు సినీప్రియులకు పరిచయం అక్కర్లేనిపేరు. చేసింది తక్కువ సినిమాలే అయిన విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది ఈ అందాల భామ. తెలుగులో పెళ్లి సందణ సినిమాతో కథానాయికగా ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ.. తొలి సినిమాతోనే అందరి దృష్టిని ఆకర్షించింది. అందాల భామ శ్రీలీల.. తెలుగు సినీప్రియులకు పరిచయం అక్కర్లేనిపేరు. చేసింది తక్కువ సినిమాలే అయిన విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది ఈ అందాల భామ. తెలుగులో పెళ్లి సందణ సినిమాతో కథానాయికగా ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ.. తొలి సినిమాతోనే అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ తర్వాత ధమాకా సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఈ సినిమాలో తన నటనతో ఆకట్టుకుంది శ్రీలీల.

ఈ మూవీ తర్వాత తెలుగులో శ్రీలీలకు వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. ధమాకా సినిమా తర్వాత అనేక ప్రాజెక్ట్స్ చేసినప్పటికీ ఆ స్థాయిలో హిట్టు మాత్రం రాలేదు. కానీ వరుసగా ఆఫర్స్ మాత్రం అందుకుంటుంది. అందం, అభినయంతోపాటు ఎనర్జిటిక్ డ్యాన్స్ తో ఆకట్టుకుంది. దీంతో తెలుగులో వరుస అవకాశాలు అందిపుచ్చుకుంది. ఓవైపు స్టార్ హీరోలకు జోడిగా నటిస్తూనే.. మరోవైపు కుర్రహీరోలస సరసన నటించింది. అయితే కొన్నాళ్లుగా ఈ బ్యూటీ నటించిన చిత్రాలు తెలుగులో ఫ్లాప్ అవుతున్నాయి. దీంతో ఇప్పుడు ఈ బ్యూటీ సరైన బ్రేక్ కోసం వెయిట్ చేస్తుంది. అయితే వరుసగా ఫ్లాపులు వస్తున్నప్పటికీ శ్రీలీల డిమాండ్ మాత్రం తగ్గడం లేదు. ఇటీవలే పరాశక్తి సినిమాతో కోలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. శివకార్తికేయన్ హీరోగా నటించిన ఈ సినిమా కూడా ఫ్లాప్ అయ్యింది. తెలుగులో ఈ అమ్మడు ఇప్పటివరకు పది సినిమాల్లో నటించింది. వాటిలో హిట్ అయినవి రెండే రెండు సినిమాలు అందులో ఒకటి ధమాకా అయితే మరొకటి భగవంత్ కేసరి సినిమా.. అయితే భగవంత్ కేసరి సినిమా బాలయ్య ఖాతాలోకి వెళ్ళిపోయింది. ఇటీవలే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో నటించింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా కూడా ఫ్లాప్ అయ్యింది. దాంతో ఈ అమ్మడికి తెలుగులో ఆఫర్స్ తగ్గాయి. ప్రస్తుతం శ్రీలీల అవకాశాల కోసం ఎదురుచూస్తుంది. ఇక సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ అభిమానులను ఆకట్టుకుంది. రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది శ్రీలీల. ఈ చిన్నదాని ఫోటోలకు ఫిదా అవుతున్నారు కుర్రకారు.



PUBLISHED AND OWNER BY AVANAGANTI ANIL KUMAR Published at 3-83/A, BADANGPET, BALAPUR, RANGAREDDY District TELANGANA - 500058. Printed at SMILYSONLINE 6-7-48, VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District, TELANGANA - 500070. EDITOR AVANAGANTI ANIL KUMAR PRGI NO. : TGTEL/26/A2290 , CELL : 9133444314